REGD. No. HNL 18 | ESTD: 1930 | 15 6-1990 | శుక్రవారం | రు. 1.50 లు

జమీన్‌రైతు

సంపుటి: 61 సంచిక 24 | స్థాపకులు: నెల్లూరు వెంకట రామానాయుడుగారు | మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు శ్రీరామమూర్తి | సంపాదకుడు: నెల్లూరు శైలేంద్రప్రసాద్

చెన్నా తిరిగిరాగానే మంత్రివర్గ విస్తరణ?

రాజధాని రాజకీయాలు

* మా ప్రత్యేక ప్రతినిధి *

ముఖ్యమంత్రి అమెరికాలో ఆరోగ్యం కుదుటపడుకొని, త్వరగా ఆంధ్రప్రదేశ్‌కు రావాలని అందరూ కోరుకుంటున్నారు. ముఖ్యమంత్రి లేనిలోటు పరిపాలనా రంగంలో అన్నిటా వ్యాపించింది. ఆరోగ్యం క్షీణించిన ముఖ్యమంత్రి సమర్థవంతంగా పరిపాలించలేరనేది స్పష్టం. ఆ దృష్ట్యా ముఖ్యమంత్రి చికిత్సకై తీసుకున్న నిర్ణయం సముచితమే. తుఫాను సమస్యలేకుంటే ఇంకా ముందే మూత్రపిండ మార్పిడి జరిగి వుండేది. డా॥ చెన్నారెడ్డి పుత్రుడు రవీంద్రరెడ్డి తనమూత్రపిండాన్ని దానం చేసి అభినందనీయుడయ్యారు. నేడు గుండెకంటే మూత్రపిండం ముఖ్యమైనదిగా మారింది. మార్పిడి క్లిష్టతరం. మార్పిడి అనంతరం కూడా జాగ్రత్తగా పోషించుకోవాలి. అందునా మన ముఖ్యమంత్రికి మధుమేహం వున్నందున అతి జాగ్రత్తగా వుండటం తప్పనిసరి. అందే తొలగడపలే పాలనలో క్రమం తం సాధ్యంకాక పోవచ్చు. ఇది ఎవరైనా అర్థం చేసుకో గలరు

ముఖ్యమంత్రి ఈ సారి ఇండియాకు రాగానే మంత్రివర్గ విస్తరణ జరపటం, కార్పొరేషన్లవంటి సంస్థలకు నియామకాలు భర్తీచేయటం విరివిగా చేస్తారనుకోవచ్చు. దీనితోబాటు ముఖ్యమంత్రి తన విధులను కూడా పంచేయాల్సివుంటుంది. కొన్నాళ్ళపాటు చేసిన మంత్రుల పనుల్ని, ఇతర కార్యక్రమాల్ని పర్యవేక్షణ చేస్తూ, జాగ్రత్తగా అమలుజరిగేటట్లు మాత్రమే డా॥ చెన్నారెడ్డి వ్యవహరించక తప్పదు. అంటే పరిపాలనరంగంలో వికేంద్రీకరణ వాస్తవంగా అమలుపరచాలన్నమాట

ఆ మధ్య శాసన సభాపతికి ఆయన కుమారుడు మూత్రపిండం దానం చేయగా, ఇక్కడే శస్త్రచికిత్స చేసి అమర్చారు. ఆ తరువాత ఆయన మంత్రి అయ్యారు, గ్రంథాలయ పరిషత్తు అధ్యక్షులయ్యారు. సభాపతికి కూడా మధుమేహం వున్నందున తరచు ఇబ్బందులు ఎదుర్కొనవలసి వస్తున్నది. అయితే జాగ్రత్తగా వ్యవహరిస్తూ పోతున్నందున రత్నసభాపతి రాజకీయాల్లో కొనసాగుతున్నారు. తొలత వున్నంత హుషారుగా లేకపోవడానికి వయస్సు, మధుమేహం అడ్డొస్తున్నాయి.

ఇదే ఉదాహరణ డా॥ చెన్నారెడ్డికి కూడా వర్తిస్తుంది. అమెరికాలో మూత్రపిండాలు మార్పించుకున్న పార్లమెంటు సభ్యుడు కీ॥ శే॥ కె.ఎల్.ఎన్. ప్రసాద్ ఆ తరువాత తరచు బాధలకు గురైనాడు మూత్రపిండాల విలువనుబట్టి జాగ్రత్తగా వుండక తప్పదు, ముఖ్యమంత్రి రాష్ట్రంలో లేనప్పుడు జరిగినవిషయాలన్నీ ఎప్పటికప్పుడు ఆయనకు చేరవేసేవాడున్నారు. కనుక అమెరికాలో వున్నంతమాత్రాన చెన్నారెడ్డికి విషయాలు తెలియకపోలేదు కాగా మర్గురు ముఖ్యమంత్రులు మనకున్నారన్నట్లు వ్యవహారాలు సాగుతున్నాయి. అడుగడుగునా తగాదాలు కనిపించాయి. మందలించే నాథుడు లేడుగదా.

ప్రతిపక్షాలు సైతం ముఖ్యమంత్రి లేనప్పుడే విజృంభించాయి. అలాగే పత్రికలు కూడా. ఇక పోలీస్ సంగతి ఎంత తక్కువ చెబితే అంత మంచిది ఏ ప్రభుత్వానికైనా చెడ్డపేరు రావటానికి మూల పురుషులు పోలీస్ అంటే ఆశ్చర్యం లేదు. ప్రతిపక్షాల ఆందోళన ఇప్పటి వరకూ పేలవంగానే వుంది దానికి స్పందించి సమాధానం చెప్పే ముఖ్యమంత్రి లేనప్పుడు, ఎవరితో పోరాడతారు? నీడతో ఎంత సేపు ఢీకొంటారు? ఇదీ వారి సమస్య. ప్రతిపక్షాలు ప్రస్తుతం నీళ్ళలో మునిగిన బుద్ధవిగ్రహం వలె వున్నాయి అప్పుడప్పుడూ కేంద్రం నుండి ప్రధాని, ఉపప్రధాని, మంత్రులు వచ్చి ప్రతిపక్షాలకు జీవంపోసి వెళుతున్నారు.

—తరువాయి 8 వ పేజీలో



చింతల తోటల్లో
చిర్నగవులపంట పండిస్తూ
ప్రజానురంజకత్వంలో
కొత్తశిఖరాలధిరోహిస్తూ
ప్రజాభిమానమనే కొండ అండగా
నువ్వుండాలి నిండు నూరేళ్ళు.

గ్రామకక్షలే నక్సలైట్లకు దారి చూపుతున్నాయా?

వరగలి ప్రాంతంలో నక్సలైట్ల సంచారం అన్నవార్త జిల్లావ్యాప్తంగా సంచలనం సృష్టించింది. పోలీసులకు ఈ సమాచారం రావాలంటేనే తెలుసు కాబట్టి వారు పెద్దగా పట్టించుకోలేదు కాని, ఇతర జిల్లాస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ వార్త చదివి ఉలిక్కిపడ్డారు.

తెలంగాణాలోవలె ఇక్కడా కిష్టాపురం వంటి సంఘటనలు జరుగుతాయనేదే వీరి భయం. పరిస్థితి అంత తీవ్రంగా లేకపోయినా, నక్సలైట్లు ప్రవేశించే ప్రాంతంలో ఆయువాటి కథనాలు వినిపిస్తున్నాయి. పోలీసు మాత్రం అప్రమత్తంగా, ప్రతీదివ్వరు నక్సలైట్ల కదలికలను గమనిస్తున్నది ఇటీవల పి.డబ్ల్యు.జి. నక్సలైట్లు నెల్లూరు

జిల్లావార్తలు

జిల్లాలో ప్రవేశించడానికి గ్రామకక్షలను ఆసరాగా తీసుకుంటున్నట్లు తెలుస్తున్నది. తెలంగాణాలో మాదిరి ఇక్కడి సాంఘిక ఆర్థిక, రాజకీయ పరిస్థితులు గ్రామీణ జీవనవిధానం వర్గాలను విప్లవోద్యమాల వల్ల ఆకర్షించేవిగా కన్పడకపోవడంతో; గ్రామాలలోని కక్షలను రెచ్చగొట్టి తద్వారా రంగప్రవేశం చేయజూస్తున్నారు. వరగలి ప్రాంతంలో వీరి సంచారానికి కూడా ఇదేదారి ననుసరిస్తున్నట్లు తెలుస్తున్నది.

వరగలి ప్రాంతంలోని చింతవరం, అంకిలపాటూరు, వీరూరు, ఐల్లి వో లు గ్రామాలలో గ్రామకక్షలున్నాయి. మోమిడి, తమ్మినపట్నం, వరగలి, లింగవరం వంటి గ్రామాలలో వేమారెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబానికి ఎదురులేదు. కాని, తక్కిన నాలుగు గ్రామాలలో వేమారెడ్డి, నల్లపరెడ్డి కుటుంబాలకు పర్గాలున్నాయి. తెలుగుదేశం అధికారంలో వున్నంతకాలం, శ్రీనివాసులురెడ్డి, వేమారెడ్డివర్గాన్ని అణచివేస్తూ వచ్చాడు. అప్పుడు రాడికల్స్ సభలకు హాజరైనప్పుడు రాధాకృష్ణారెడ్డి అప్పుడు శ్రీనివాసులురెడ్డి అనుచరుడిగా, రామచంద్రారెడ్డిపై పలుపిటీషన్లు పెట్టాడు వీడుకూడా రాధాకృష్ణారెడ్డిని దొంగ స్మగ్లర్‌గా నిరూపించి, అరెస్ట్ చేయించాడు. ఈ లోగా ప్రభుత్వాలు మారడం శ్రీనివాసులురెడ్డి ప్రభ క్షీణించడంతో ఈ గ్రామాలలో వేమారెడ్డి కుటుంబానికి పైచేయి దొరికింది. రాజకీయంగా తమకు సరైన అండ దొరకలేదనే నిస్పృహతో రాధాకృష్ణారెడ్డి వ దివాసు, కొందరు హరిసుబ నక్సలైట్ల సహాయం అర్థించినట్లున్నారు

అయితే వీరు స్థానికపరిస్థితులపై నక్సలైట్లకు తప్పుడుసమాచారమందించి, వాళ్ళి పెడత్రోవ పట్టిస్తున్నారన్న ఆరోపణ ఒకటుంది. భూసంస్కరణల సమయంలో వేమారెడ్డి కుటుంబం 2700 ఎకరాల మిగులుభూమిని ప్రభుత్వానికి అప్పచెప్పింది. అయితే వారు దాన్ని రెవిన్యూ అధికారులకు స్వాధీనం చేయలేదు. ఆయా గ్రామాలలోని పేదలందరినీ పిల్చి, తమంతట తాముగా పంచిపెట్టారు. దీనితో వేమారెడ్డి రామచంద్రారెడ్డి తమ పొలాలను బినామీ పేర్లతో పెట్టి అనుభవిస్తున్నారన్న అపోహకల్గింది మంత్రిగా శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి పలు విచారణలకు ఆదేశించాడు పేదల పక్షపాతిగా పేరు పొందిన ప్రస్తుత కలెక్టరు శ్రీ కె రాజు స్వయంగావెళ్ళి ఆ భూములను చూసి, సాగుదార్లతో మాట్లాడి వచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం పెద్ద సర్వేబృందాన్ని నియమించి, అంగుళం అంగుళం కొలతలు వేయించింది. గూడూరు సబ్ కలెక్టర్ కూడా ఒక విచారణ రిపోర్టు ఇచ్చారు. క్రైస్తవ మిషనరీలు కొందరు ఆ గ్రామాలకు వెళ్ళి ప్రైవేటుగా విచారణ జరిపారు. ఈ దర్యాప్తులు వేటిలోనూ వేమారెడ్డి కుటుంబం తొక్కిపెట్టినవన్నీ – మిగులు భూములేవీ బయటపడలేదు. గ్రామస్తులందరూ ఏకకంఠంతో ఆ పొలాలు తమస్వాధీనంలోనే వున్నాయని చెప్పారు.

ఈ వాస్తవాలు నక్సలైట్లు గ్రహించారో లేదో తనకు తెలియదు స్థానికులు చెప్పిన మాటలను నమ్మి, వేమారెడ్డి కుటుంబం స్వాధీనంలో రెండువేల ఎకరాల ఆక్రమభూమి వుందన్న అభిప్రాయంతోనే వాసున్నట్లున్నారు.

ఏదిఏమైనా గ్రామకక్షలు నక్సలైట్ల వంటి వర్గమూలకాలకు పెరుగుదలకు తోడ్పడటం దురదృష్టకరం. కాబట్టి

అక్షరం నా ఆయుధం

జయంపు కృష్ణ

(శ్రీశ్రీ వర్ధంతి సందర్భంగా)

అంతరంగం
నా అక్షర మందిరం
అక్షరం
నా ఆయుధం.
తపస్సుతో
ఓ రంగుల కల
అన్వేషిస్తాను
విసిరి, ఓ ప్రామిసరం.
కన్నీటి కణాన్ని
తనువెచ్చని మర్మ
ఒత్తి, కత్తిరించి;
కాంతిని వెలిగిస్తాను
చీకటిని
కూకటివేళ్ళతో
పెకలిస్తాను.
ఆ వెలుగులో
దిక దిశలా నడుస్తాను;
ఏడుస్తున్న
సాటి బిక్కజనాల
అశ్రుకణాలను తుడుస్తాను.
అక్షరాన్ని అక్షరాన్ని
చెకుముకి కొట్టించి,
కొత్త జ్వాలను
భుగభుగ పుట్టిస్తాను;
పృథ్విలో
నిరంకుశమైన స్వార్థాన్ని
గులగల నెట్టేస్తాను.
దట్టావున్న
కన్నీళ్ళకోస ; కష్టాలకోసం
నివదికి నన్ను నేను దహించుకుని
నేనే వెలుగునై
లోకాన్నంతా వ్యాపిస్తాను;
శోకాన్ని రూపు మాపేస్తాను.

• • •

సమాజంలో దగాపడిన
హీనులకోసం, దీనులకోసం
అహరహం
నాలో రాసుకున్న; వెలరేగుతున్న
కాంతిల అక్షర అణువుల
విస్ఫోటన వికటాట్ట హాసాన్ని
నిశ్చలంగా అరసాన నిలబడి
ఆలాపిస్తూ; స్వాగతిస్తున్న
ఆ వ్యక్తి ఎవరు!!!
అనంతలోకాల్లోకి ప్రాకుతూ
అక్షరం దావమై
అపూర్వ దీపమై
భాసిస్తూ; హసిస్తూ
విప్లవాలి వందనంతో
నిరీక్షిస్తున్న ఆ అగ్నిపూవు
శ్రీరంగం శ్రీనివాసరావు

తంగా తమ వ్రతికారం తీర్చుకోవడానికి రాడికల్స్‌ను ఆశ్రయించడమంటే కొరివితో తలగోక్కోవడమౌతుంది స్థానిక నాయకులు తమ అనుచరులను అటువంటి తీవ్రవాద దర్శలకు ఒడిగట్టకుండా నివా

—కొరవ 8వ పేజీలో

జమీన్ రైతు

ర్యాడికల్స్ రాజ్యం

రాష్ట్రంలో ఇప్పుడు ర్యాడికల్స్‌దే రాజ్యం; వారు చెప్పిందే శాసనం; వారు అమలుచేసేదే చట్టం; వారికి ఎదురుచెప్పేవారు; మారు పలికేవారు లేరు; వారు నోటీసుపంపితే పెద్ద పెద్ద కాంట్రాక్టర్లు, వ్యాపారులు లక్షలకులక్షలు మూటలుకట్టి, సమర్పించాల్సిందే; వారు హెచ్చరిక పంపితే ఎమ్మెల్యేలు, ఎమ్పీలు మూటాముల్లె సర్దుకొని నగరాలకు వలసపోవలసిందే; వారి హిట్ లిస్టులోపడిన ఎస్. పి. లు, డి. ఐ. జి. లు సైతం కంచుకోటలువెతుక్కొని తలదాచుకోవలసిందే; ఎవరైనా పొరపాటున వారి కదలికలను గమనించారా, ఆ రోజుతో వారికి నూకలుచెల్లు; ఊళ్ళలోకి వచ్చిన పోలీసులకు ఎవరైనా తిండి పెట్టారా, వారి చేతులు రెండూ తెగనరకడం ఖాయం.

నక్సలైట్లు దయతలిస్తేనే గ్రామాలకు ఆర్ టి సి బస్సులు నడుస్తున్నాయి; నక్సలైట్లకు అడిగినంత మామూలు చెల్లిస్తేనే మార్కెట్ యార్డులలో వ్యాపారాలు జరుగుతాయి; నక్సలైట్లు కరుణ చూపితేనే ఏ కాంట్రాక్టరైనా పనిచేసుకోగల్గేది; అనుమతి నక్సలైట్లు సరేననేంతవరకు ఏ రైతూ తనపొలంలో నాట్లు వేసుకోలేడు.

తెలంగాణాలోను, విశాఖ, గోదావరి జిల్లాలలోని ఏ జె న్సీ ప్రాంతాలలోనూ ఇదీపరిస్థితి. అక్కడ రాష్ట్ర ప్రభుత్వం నిర్వీర్యమైపోయింది; నామమాత్రావశిష్టమైంది. నక్సలైట్లపట్ల ఎన్ టి రామారావు ప్రారంభించిన మెతకవైఖరిని చెన్నారెడ్డి మరింత ఉదారబుద్ధితో కొనసాగించడంతో నక్సలైట్ల కత్తికి ఎదురన్నదే లేకుండాపోతున్నది. వారికి ప్రజాస్వామ్య హక్కులు పునరుద్ధరిస్తున్నామనే అందమైన మాటతో చెన్నారెడ్డి ప్రభుత్వం నక్సలైట్ల విచ్చలవిడికి, విశృంఖలత్వానికి గ్రీన్ సిగ్నల్ మంజూరుచేసింది. పోలీసుల కాళ్ళుచేతులు కట్టి, మూలపడద్రోసింది.

నరమాంసం మరగిన పులిని బోనులోనుంచివిడిచి నగరంలో విహారయాత్ర చేసిరమ్మంటే ఏమిజరుగుతుంది? ఊరికే రోడ్లలో తిరుగుతుందా? లేక కన్పడినవాడినల్లా పంజావిసిరిపట్టుకొని, విందుభోజనాలు చేస్తుందా? నక్సలైట్ల విషయంలో అదేజరిగింది. ప్రభుత్వమిచ్చిన స్వేచ్ఛను ఆసరాగాతీసుకొని వారు గ్రామగ్రామంలో, ప్రతి పట్టణంలో తమ కార్యకలాపాలను విస్తృతం చేసుకున్నారు. ఎ కె 47 తుపాకులను సైతం బహిరంగంగా పట్టుకొని తిరిగి, ప్రజలను బెదరగొట్టారు. అధికారులకు ఆదేశాలు జారీచేసి మరీ పనులు చేయించారు. ప్రతి గ్రామంలో ప్రజాకోర్టులు పెట్టి చట్టాన్ని తమచేతుల్లోకి తీసుకున్నారు. తాము దోషులుగా నిర్ణయించినవారిని పాశవికంగా హింసిస్తున్నారు; అనాగరిక శిక్షలువేసి అమలుచేస్తున్నారు. ఇంకొకప్రక్క గ్రామాల్లో తమ చిత్తానుసారం భూసంస్కరణలపేరిట పొలాలు పంచుతున్నారు.

ఈ పంపకంలోకూడా ఒకవిధానం, ఒకపద్ధతిలేవు. ఏ దళానికి ఏది మంచిదన్పిస్తే అది అమలుచేసేస్తున్నారు. కొన్నిచోట్ల మిగులు భూములున్నవారినుంచే పొలాలు పెరుక్కొని పంచుతుంటే, కొన్ని దళాలవారు పదెకరాల రైతులను కూడా బెదిరించి పొలాలు రిజిష్టరు చేయిస్తున్నారు.

పరిస్థితి ఇంత తీవ్రమౌతున్నా ప్రభుత్వంలో మాత్రం కదలిక లేదు. పోలీసుయంత్రాంగాన్ని సమాయత్తంచేసే సంకల్పబలం ప్రభుత్వనేతలలో కన్పించడంలేదు. ప్రభుత్వం చెప్పినా కదలి సమరరంగంలోకి దూకగల ఆత్మస్థయిర్యం పోలీసులలో కన్పించడంలేదు. ఇంతకాలం నక్సలైట్ల అరాచకాలను చూస్తూ వూరకుంది, ఇప్పటికిప్పుడు వారిని అదుపుచేయమంటే పోలీసులకు మింగుడుపడడంలేదు. వారికి అందుకవసరమైన ఆధునిక ఆయుధాలు, సమాచార వ్యవస్థ సైతం కొరవడివున్నాయి.

ఏమైనా నక్సలైట్ల విషయంలో ప్రభుత్వ ఉదాసీన వైఖరి విచిత్రంగావుంది. అది ఏ విపరిణామాలకు దారితీస్తుందో అనూహ్యంగా వుంది. కనీసం ఇప్పటికైనా ప్రభుత్వం కార్యరంగంలోకి దుమికి, ఒకవైపు నక్సలైట్ల ఉక్కుపాదానికి కారణమైన గిరిజనుల వెనుకబాటుతనాన్ని నివారించడంతోపాటు, వారి ఆయుధసేకరణను, భూముల పంపకాన్ని తక్షణం నివారించడం అవసరం. అది ఎంత త్వరగా జరిగితే రాష్ట్రానికంతమేలు.

జమీన్ రైతు

14-6-1940

16 పేజీలు అణా

నెల్లూరు తాలూకాఫీసు లంచ్ చోరీకేసు

సబ్ డివిజనల్ మెజిస్ట్రేటువద్ద విచారణ పూర్తి అయినది. వరాలు అబ్దుల్ గఫూర్, మస్తాన్ వల్లిగారు పైన దొంగతనం నేరానికి కేసు సెషన్సు కోర్టుకు పంపబడినది. ముద్దాయీలు నెల్లూరు సబ్ జైలులో రిమాండులో వున్నారు.

నాణ్యాల నష్టయి ఏర్పాటు

ప్రజలకుఎన్నినాణెములుకావలెనంటే అన్ని నాణ్యములను అందుబాటులోను చటకుగాను కేంద్ర ప్రభుత్వము వారు రిజర్వుబ్యాంకి, ఇంపీరియల్ బ్యాంకువారితో యేర్పాటుచేసుకొని వున్నారు. జెడు పుట్టించే పుకారులు చెలరేగిన దున ఆగ్రాలో నోట్లకు రూపాయలుదొరకడం కష్టమైంది. ప్రజల వ్యామోహం తొలగించడానికి జిల్లా అధికారులు నోట్లకు రూపాయలిచ్చే డిపోలను యేర్పాటుచేశారు.

నెల్లూరు అరెస్టులు

జిల్లా కో-ఆపరేటివ్ బ్యాంకింగ్ యూనియన్ సెక్రెటరీ బెజవాడపల్లి కృష్ణరావు, రావి ఆదిశేషయ్యగార్లను ఇండియా రక్షణచట్ట క్రింద 18 తేదీన పోలీసులు అరెస్టుచేసి 14 తేది ఉ॥ మెయిలులో వేలూరుకు తీసుకొని వెళ్ళిరి.

Postal Complaint

లింగసముద్రం పోస్టుకు చెందిన మొగిలిచెర్ల కో-ఆపరేటివ్ సొసైటీ ప్రెసిడెంటు 11-6-40 తేదీన ఏప్రెల్ 6, 16, మే 10, జూన్ 4 తేది పత్రికలు తమకు చేరలేదని పోస్టల్ కంప్లెయింట్ ఇచ్చారు. బ్రాంచిపోస్టాఫీసుల్లో కొన్నిచోట్ల ఈ ఆచారం జరగడం కద్దు. ఇతరుల పత్రికలు అక్కడ చదువుకోడానికి ఎవరికన్నా ఇచ్చేదన్ని వారు చదివి దయాధర్మంగా రిటర్న్‌చేస్తే దాన్ని అడ్రసుదారుడుకు పంపేదన్నీ రిటర్న్ చేయకపోతే పత్రిక అసలే రాలేదని చెప్పేదన్నీ కద్దు. ఈలాంటి అక్రమాలు కనిపెట్టి

50 ఏళ్ల క్రితం ఈ వారం

పోస్టల్ డిపార్టుమెంట్ వారికి కంప్లెయింట్ ఇవ్వబడెను

రంగాగారి కేసుగూర్చి గాంధీజీ టెలిగ్రాం.

Professior should come out and defend.
11-6-40 wardha Gandhi

తలమంచి-కమ్మపాళెం

29-5-1940 కోవూరు తాలూకా ఆఫీసులో జరిగిన తలమంచి-కమ్మపాళెం పొత్తు పంచాయతీ అధ్యక్ష యెన్నికలలో శ్రీ పెన్నబూరు సుందరరామరెడ్డిగారిని యేకగ్రీవంగా ఎన్నుకొనిరి.

మిలిటరీ పనులకు జర్మనీలో కుక్కల సమీకరణము

గత ప్రపంచ యుద్ధములో కుక్కల యొక్క తెలివి సాహసములు వర్ణనాతీతములు. ఎన్నియో వేల ప్రాణులు బలిపశువులుగా తమ ప్రాణాలను దక్కించుకొన్నారు. సర్వకాలంలో కుక్కలకు కోట్లు తొలగి వరుసలు, మేకులు లాటి తగిలించి యుద్ధం మధ్యలో వదిలివేసేవారు ఇవి పోయి క్రుసైన్యాన్ని చెల్లాచెదురుచేసేవి.

ఒక రెడ్‌క్రాసుకు సంబంధించిన కుక్క "కోమాన్స్ ల్యాండు"లో ఒక గాయపడిన సైనికుడిని చూచింది. ఇగ నికేరో విపత్తు సంభవించినదని తెలిసి డాక్టరును రప్పించుటకై పెద్దగా మొరగడానికి ఆరంభం చేసింది. అట్లు అరుస్తుండేటప్పుడు ఒక తుపాకిగుండు దెబ్బ దానికాలికి తగిలింది. ఆ బాధతోనే అది ఆ సైనికునివద్ద ఇంకా అరుస్తూయుండింది. సరే, డాక్టరు వచ్చారు కొంతసేపటికి దాని గాయానకు చికిత్సచేయబోయారు. అది నిరాకరించి సైనికుడికి ప్రథమచికిత్స"గి హాస్పిటలుకు తీసుకొనిపోయి దాకా పూచుకోలేదు. కాని తరువాత దీనికి చికిత్సచేయబోయేముందే గతించింది. చూచితిరా! తన ప్రాణమును త్యజించి ఇతరుని ప్రాణమును కాపాడినది.

గాలివాన

14-6-40

ఎర్రంరెడ్డి కోదండరామిరెడ్డి

పదియురెండేండ్లు రేయిబవళ్ళు దీక్ష
నెత్తురోడిచి పెంచిన నిమ్మతోట
స్వామి! భవదీయ నిశ్వాస వాయుహతిని
క్షణములోనుడ్చి తేమి సిద్ధించెనోయి?

—కొరవ 9 వ పేజీలో

నడిరోడ్లో అంగళ్లు పెడితే నడిచే దెట్లా?

నెల్లూరు లీలామహల్‌కు ప్రక్కగా ఒక వీధివుంది. మునిసిపాలిటీ దానికి చక్కటి సిమెంట్ రోడ్డువేయించి. కాని, ఆ రోడ్డు మొత్తాన్ని వెల్డింగ్ షాపులవాళ్ళాక్రమించేశారు. లీలామహల్ రోడ్లో ఆ వీధి కలిసే మొగుదాలలో నాలుగు వెల్డింగ్ షాపులు పెట్టారు. పేరుకు వారికి తలా ఒక గదివుంది. కరెంట్ కనెక్షన్‌కు మోటార్లకు మాత్రమే ఆ గదులు సరిపోతాయి. వెల్డింగ్ చేసే గేట్లు, గ్రిల్లు, ఇనుపసామాను రోడ్లోనే వేసి పనిచేస్తున్నారు. దానికి తోడు ఆ వీధిలో ఇక సైకిల్ తిరగడానికికూడా సందులేదు. నడవడమే కష్టమైపోతుంది. వెల్డింగ్ రవ్వలు రయ్‌మని ఎగిరివచ్చి పడుతుంటాయి. చీలలు, గింజలు విరిగిపడి కాళ్ళకు గ్రుచ్చుకుంటున్నాయి. ఎవరైనా పాదచారులు, రోడ్డుకు అడ్డంగా వున్న సామాను తియ్యమని అడిగితే దాలు-అంగళ్ళవాడు గయ్‌మనిలేస్తున్నారు. ఈ వీధిలోకి ఎవరు రమ్మన్నారని అడుగుతున్నారు.

ఏమిటీ అన్యాయం? జనంతిరిగేరోడ్డును ఇంత ఇచ్చలవిడిగా వాడుకొంటుంటే అడిగేవాడే కరువయ్యాడేమి? మునిసిపల్ అధికారులు నడిరోడ్లో సాగుతున్న ఈ వ్యాపారాన్ని నివారించాలి.

నెల్లూరు —డి. వి. రావు

పి ఆర్ క్లబ్ గురించి మీకేమితెలుసు?

"ఒకనాటి కాలక్షేపకేంద్రమే ఈనాడు విజ్ఞాన కేంద్రమైంది" అనే హెడ్డింగ్‌తో గూడూరు పి ఆర్ క్లబ్ గురించి మీరు వరుసంగా వ్రాసిన వార్త నేనిటీవలేచదివాను. ఏదో ఒక్కరితో, కార్యదర్శియింలో వీ క్లబ్ పెద్దలతో మాట్లాడి ఈ వార్త వ్రాసినట్లున్నారు తప్ప, ఆ క్లబ్‌ను చూసి వ్రాసినట్లు లేదు. ఈ క్లబ్‌లో జూదాల ప్రాముఖ్యం పారాయణంతప్ప వేరేమీ దు వసరదీక్లల్లో టెన్నిస్ కోర్టు ప్రక్కకు తొంగిచూస్తే

జమీన్ రైతు

మందు బాబుల విలాసాలు కన్పిస్తాయి.

టెన్నిస్ కోర్టు వున్నంతమాత్రాన, టోర్నమెంట్లు జరిపినంత మాత్రాన మా క్లబ్‌ను విజ్ఞానకేంద్రమని అనడం తొందరపాటే అవుతుంది. మా గూడూరు టౌనులో ఒక్క పి ఆర్ డబ్ల్యు టెన్నిస్ కాదేమి, దాని అనుబంధ సమస్తలను తప్ప. మందేసినీ క్లాపిస్తూ వ్రాయడం తగదు. ఒకసారి పిరేవ్రాశారు. "బురద, ముగ్గీ లేకుంటే అది గూడూరేకాదు" అని ఈనాటికీ అదేపరిస్థితి. ఆ బురద, మురికి వీధులకే కాక, పౌరుల మనస్సులకు కూడా పట్టుకొని వుంది. దసరాకు ఉత్సవాలలోజన అర్ధరాత్రి దాటినతర్వాత రికార్డుడ్యాన్సుల పేరిట వేసే వరమభయంకర కుప్పిగంతులను అరవాటితోసహా వీధుల్లో నిలబడి, ఎగబడిచూసే సంస్కృతి మాది.

—ఒక గూడూరు పౌరుడు

కరెంట్ బిల్లులాఫీసులో వసతుల కరువు

రామలింగాపురంలో కరెంటు బిల్లుల

—కొరవ 9వ పేజీలో

ఏ ఊర్లో ఎంతపంట పండేది ఉపగ్రహాలు చెప్పేస్తున్నాయి!

[ఇన్సాట్-1డి ప్రయోగం విజయవంతమైన సందర్భంగా ఈ వ్యాసం. —సం. జ. జ్యో.]

కళ్ళకు కనిపించని సుదూర తీరాలలో ఎల్లలను దాటకుండా, ఆకాశాన్ని అధిగమించి, శూన్యంలో ఉంటూనే, నిశ్శబ్దంగా విహరించే ఉపగ్రహాలు మానవాళికి చేస్తున్న ఉపకారాలు వింటుంటే వింత గొల్పుతున్నది. విస్మయం కలుగుతుంటుంది. నింగికెగసే రాకెట్లను విచిత్రాశ్చర్యంతో చూసే పసి-పిల్లల్లో ముచ్చటగా కల్పి రోదసిలో నిర్విరామంగా తిరిగే ఉపగ్రహాలు చేస్తున్న పనులు వింటే విస్మయానంద పరవశులం కావడం సహజం.

రోదసీ పరిశోధనకు గాని, అణుశక్తి పరిశోధనకు గాని శ్రీకారం చుట్టింది స్వర్గీయ ఇందిరాగాంధీ. శాస్త్రవేత్తలకు స్వయంసిద్ధ అధికారమిచ్చి, వారడిగినంత నిధులు సమకూర్చి, కోరిన వసతులన్నీ కల్పించి శాస్త్ర విజ్ఞానరంగంలో ప్రపంచం ముంగిట భారతదేశం పేరు మార్మోగాలని; ఏ అభివృద్ధిచెందిన దేశానికి మనం తీసిపోమని నిరూపించాలని ఆరాటపడి శాస్త్రజ్ఞులను పురమాయిస్తే- కూటికి గతిలేని దేశానికి రాకెట్లెందుకని ప్రపంచమంతా గేలిచేసింది. ప్రతిపక్షాలూ దుయ్యబట్టాయి. ఒక్క కంటే దృఢమైన 'ఉక్కు మనిషి'గా ప్రసిద్ధికెక్కిన నాయకురాలు ఆమె వేటినీ లెక్కచేయలేదు.

ఆమె దీర్ఘదృష్టి దృఢసంకల్పం ఈరోజు దేశానికి ఎనలేని మేలు చేస్తున్నది. తాను పెంచిన చెట్టు ఫలాన్ని చూసే భాగ్యం ఆమెకు లేకపోయినా, జాతిమొత్తం వాటిని అనుభవిస్తున్నది.

భారతదేశం ఉపగ్రహాలను రోదసికి పంపుతున్న సంగతి అందరికీ తెలిసిందే. కాని, ఆకాశవీధుల్లో చేరాక అవేమి చేస్తున్నాయో చాలామందికి తెలియదు. రోజూ టీవీలో (వార్తల్లో) వాతావరణం ఫోటో పంపడమే వాటి డ్యూటీ అని అధికులు అనుకుంటుంటారు. ఉపగ్రహాల విధినిర్వహణలో ఆ ఫోటోలు ఒక భాగమేకాని, అదే సర్వంకాదు. మన కళ్ళకు కనపడకుండానే ఉపగ్రహాలు మన నిత్యజీవితంలోని ప్రతి అంశాన్ని వేయికళ్ళతో గమనిస్తుంటాయి.

ఉపగ్రహాలు చాలా రకాలు. వాటిలో రిమోట్ సెన్సింగ్ సెటిలైట్లు ఒకరకం. మన శ్రీహరికోట కేంద్రం నుంచి రోదసీలోకి ఎగిరిన స్వదేశీ రాకెట్ లాంచింగ్ వాహనం 1988 లో మొట్టమొదటిసారిగా ఈ రకం ఉపగ్రహాన్ని ఐ ఆర్ ఎస్-ఐ ఏ-రోదసీలోకి ప్రవేశపెట్టింది. ఆర్యభట, రోహిణి, భాస్కర, అమెరికాలో తయారు చేయించిన ఇన్సాట్-1 ఉపగ్రహాలకు, ఐ ఆర్ ఎస్ ఉపగ్రహాలకు తేడా వుంది. ఇన్సాట్-1 సిరీస్ సెటిలైట్లు సమాచార సంబంధాలకు, వాతావరణ హెచ్చరికలకు ఉపయోగపడితే- ఐ ఆర్ ఎస్ లు పర్యవేక్షణ చేసుకొని దేశంలోని ప్రకృతి వనరులను, పైరు పంటలను కనిపెడ్తుంటాయి.

గ్రామస్థాయిలో ప్రత్యేకంగా భూమిని ఐ ఆర్ ఎస్ ఉపగ్రహం కేవలం 22 రోజులలో సర్వే చేసి, మ్యాపులు పంపగల్గుతుందట. అది చేసే పనులు వింటే విచిత్రంగా వుంటుంది. ప్రస్తుతం ఉపగ్రహాన్ని ఉపయోగించి పంజాబ్, హర్యానా, ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలలో ఎన్ని ఎకరాలలో గోధుమ పంట వేసి వుండేది తెలుసుకోగల్గుతున్నారు. త్వరలోనే వరి వంటి ఇతర పంటల సమాచారానికి దీన్ని వాడబోతున్నారు. ఉపగ్రహం పంపే లెక్కల్లో ఒక్క ఎకరాకూడా తేడా రావడంలేదట.

కేవలం విస్తీర్ణం చెప్పడమే కాదు. ఏఏ ప్రాంతంలో పైర్లు ఏరకంగా వున్నాయి, వరిదిగుబడి ఏ ప్రాంతంలో ఎంత వస్తుంది;

—తరువాయి 10వ పేజీలో

సణుగుడు

*** ఇంగ్లీషు స్కూళ్ళపై మోజుతో వచ్చే బాధలెన్నో!**

మల్లెపూలకు, మామిడి పళ్ళకు సీజన్ ఉన్నట్లే, స్కూలు సీట్లకూ సీజనుంది. జూన్ నెలరాగా అదే సందడి. వయసులో చిన్న తల్లులైనా, తండ్రులైనా ఒకటే గాభరా పడిపోతుంటారు. దృష్టంతా స్కూళ్ళపైనే; వాటిలో సీట్లపైనే; తాము పడే పాట్లపైనే; స్కూళ్ళలో చెప్పని చదువులపైనే; చెప్పి మరీ గుంజే ఫీజులపైనే! మా కే ఒక్క వంశోద్ధారకుడో లేక వంశోద్ధారకురాలో వుంటేచాలు. వాళ్ళకు కోరినస్కూళ్ళో సీటు సంపాదించడంకంటే పెద్దశిక్ష వేరేవుండదు. జనాభా పెరిగిపోయి, జన్మాంతర శిక్షలు వేయడానికి యమలోకంలో తగిన సిబ్బందిలేక, చిత్రగుప్తుడే ఈ శిక్షను కనిపెట్టి వుండాలి. ఏ జన్మలో చేసినపాపం ఆ జన్మలోనే అనుభవింపజేస్తే తమకు కొంత విశ్రాంతి దొరుకుతుందని చెప్పి, యముణ్ణి ఒప్పించి, ఇంగ్లీషు మీడియం స్కూళ్ళ మోజును తల్లిదండ్రుల మెదళ్ళలోకి ఎక్కించి వుండాలి.

రెండవ తరగతికోగానూ-ఊళ్ళలో కల్ల పితీపమేలు అనేపద్యం చదివినట్లు గుర్తు ఇప్పుడు దాన్ని మళ్ళీ జ్ఞాపకానికి తెచ్చుకొని, స్కూళ్ళలోకెల్ల ఏ స్కూలు మేలు అనే ప్రశ్నేసుకుంటే సమాధానం రావడంలేదు. పాతరోజుల్లో ఈ పరిస్థితి లేదు. ఐదారేళ్ళ వయస్సున్నప్పు, పలక బలపం కొనిచ్చి స్తోమతవుంటే దాని బడికి పంపడానికి అర్థం చెప్పేసేది. ఇంటికి దగ్గరగా ఏబడివుంటే అదే మంచిబడి. వీధి బళ్ళలో రెండొకట్ల రెండూ... రెండ్రెళ్ళు నాలుగు అని గొంతెత్తి చదువుకొని, వీధి మొత్తం వినపడేటట్లు కోరస్‌లో రాగాలు తీసినవాళ్ళు జీవితంలో పైపైస్థాయిలకు

డోలేంద్ర

ఎదిగారు. నేను చదివేరోజుల్లో సైంట్ జోసఫ్స్‌లో చదవడమంటే చాలాగొప్ప. కాని ఇప్పుడు కె వి ఆర్ బడిగా పిలవబడుతున్న ఆంజనేయ విద్యాలయంలో నాతో పాటు చదివినవారు ఇంజనీర్లయినారు; డాక్టరీలు చదివారు; సైన్స్ టాలెంట్ పరీక్షలో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించారు; కామనాగేంద్ర అనే నా సహవిద్యార్థి ఇప్పుడు రాజస్థాన్‌లో పెద్ద పదవిలో వున్నారు. మనం మూలపేట, స్టోన్‌హౌస్ పేట తిరిగినట్లు అమెరికాకి, ఇండియాకి మధ్య విహరిస్తున్నారు. ఆరోజు నాతో

—తరువాయి 10 వ పేజీలో

నిద్రకోసం మాత్రలు వాడకం క్షేమంకాదు

మనిషి తన జీవితకాలంలో సగంభాగం నిద్రలోగడుపుతున్నాడంటే ఆశ్చర్యంగా వుంటుంది. కాని ఇది సత్యం. నిద్ర అనేది మనిషికి దేవుడిచ్చిన వరం అని అందరూ అంటుంటారు; ఎందుకంటే దైనందిన జీవితంలో మనిషి తన కష్టాలను మర్చిపోయే సమయం కాబట్టి. కాని కొందరికి ఇది వరం కాకపోగా ఒక శాపంగా (భయం కలిగించే కలలు, నిద్రలో నడవడం, నిద్రలో ఫిట్స్ రావడం) అనిపిస్తుంది. నిద్ర సరిగా రావడంలేదు అనేముందు సాధారణంగా ఎంతనిద్ర అవసరం అని తెలుసుకోవడం మంచిది.

ఒక సంవత్సరం వయస్సు లోపువారు 16 గంటలనుండి 20 గంటలవరకు నిద్రపోతారు. వయస్సు పెరిగేకొద్దీ నిద్రించే సమయంకూడా తగ్గుతుంది. 20 నుంచి 30 సం॥ల మధ్యవారికి 6 నుండి 8 గం॥ నిద్ర అవసరం. 60 సం॥ పైబడ్డ వారికి 5 నుండి 6 గం॥ వరకు నిద్ర అవసరం. నిద్ర రాకపోవడానికి కారణాలను పరిశీలించినప్పుడు ఈ క్రింది విషయాలను శాస్త్రవేత్తలు కనుగొన్నారు.

మానసిక వత్తిడివల్లగాని లేక నొప్పి కలిగించే మరే ఇతర జబ్బులవలనగాని కొన్నిరోజులు నిద్ర పట్టకపోవడం మనం గమనిస్తుంటాం. పరిస్థితుల మార్పువల్ల వారిలో నిద్రసమస్య తగ్గిపోతుంది.

Anxiety (ఆందోళన), Dipression వున్నవారిలో నిద్ర రావడం ఆలస్యం కావడం, మధ్యలో మెళకువవచ్చి మరలా నిద్రరాకపోవడం, తెల్లవారుజామున తొందరగా మెలకువరావడంవంటి సమస్యలు వుంటాయి.

ప్రతిరోజూ ఎక్కువగా మద్యపానము తీసుకొనేవారిలో మధ్యలోమెళకువరావడం, తొందరగామెళకువరావడం మరియు పగటి పూట నిద్రవచ్చినట్లు (Drowsy) గా వుండడం జరుగుతుంది.

ఏకారణం లేకుండా పూర్తిగా నిద్ర పట్టకపోవడం వంటి లక్షణం సైకోసిస్ వచ్చేముందు కనిపిస్తుంది.

కొన్నిమందులు అంటే ఎలర్జీకి, ఫిట్స్‌కి (Anxiety) కి వాడేమందులు నిలిపివేసినప్పుడుకూడా కొన్నిరోజుల వరకు నిద్ర రాకపోవడం జరుగుతుంది. కొన్నిమందులు ఉదా:. Amphetamine, Thyroxin, Caffeine తీసుకొనేవారిలో కూడా నిద్ర పట్టకపోవచ్చు.

డాక్టర్ వి. ఎస్. రెడ్డి
ఎం. డి. ఎ. బి. బి. ఎస్.
సైకియాట్రిస్ట్
పొగతోట - నెల్లూరు

కొందరిలో పుట్టినప్పటినుండిగాని లేక కొంత వయస్సునుండిగాని తక్కువసమయం నిద్రపోవడం జరుగుతుంది.

నివారణ

నిద్రరావడం లేదు అనగానే ఎక్కువమందికి గుర్తువచ్చేది నిద్ర మాత్రలు (Sleeping pills). కాని, ఇది సరైనమార్గం కాకపోగా నిద్రమాత్రలకు బానిస (Addiction) కావడానికి అవకాశం వుంది. నిద్ర రాకుండా వున్నవారు డాక్టర్‌ను సంప్రదించి సలహాను పొందిన మందులు వాడడం మంచిది. 8 వారాలకంటే ఎక్కువ కాలం నిద్ర

—తరువాయి 10వ పేజీలో

నెల్లూరు నుంచి ఢిల్లీ
విహార్మకుడు

జనార్దనరెడ్డి

వ్యవసాయ మంత్రి శ్రీ ఎన్. జనార్దన రెడ్డి 18 తేది నెల్లూరు వస్తారు. జిల్లా ప్రణాళికామండలి సమావేశంలో పాల్గొన్నారు. సాయంత్రం వర్షాధారిత పంటల ... 14 తేది పిడ్కాన్నగర్ ఇంజనీరింగ్ కాలేజీలో పాఠ్యపుస్తక భవన ప్రారంభోత్సవం; సాయంత్రం నెల్లూరులో జాతీయ రహదారి వద్ద కట్టిన స్టౌవ్ ట్రైనింగు కాలేజీ ప్రారంభోత్సవం; కోవూరు చక్కెర ఫ్యాక్టరీలో విద్యుత్ యంత్రానికి స్విచ్చాన్ చేశారు. 16 తేది జలదంకిలో మండలం కార్యాలయ భవనానికి శంకుస్థాపన చేసే కార్యక్రమం.

ఈ కార్యక్రమాలన్నింటిలో రవాణా మంత్రి శ్రీ టి.వి. సుందరరామిరెడ్డి పాల్గొన్నారు.

తుఫాను మాస్టర్ ప్లానుకు అనుగుణంగా చేపట్టాల్సిన పనులను, ఎమ్మెల్యేల సలహాలను స్వీకరించారు. సోమశిల ప్రాజెక్టు సత్వర నిర్మాణానికి త్వరలో ఉన్నతాధికారుల సమావేశం జరపాలని నిర్ణయించారు. తుఫానుకు దెబ్బతిన్న రైతులకు సహాయం అందించేందుకు నిధులు విడుదల చేయాలని, పంపకం ప్రారంభమౌతుందని వ్యవసాయ మంత్రి శ్రీ ఎన్. జనార్దనరెడ్డి ప్రకటించారు.

డాక్టర్ సి ఆర్ రెడ్డికి సలహా సంఘం పదవి

గూడూరులో పేరుపొందిన డాక్టర్, శ్రీ సి.ఆర్. రెడ్డిని రాష్ట్ర డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ సలహా సంఘం సభ్యుడుగా నియమించారు. రెండు సంవత్సర కాల పరిమితి వున్న పదవి ఇది.

ప్రణాళికా మండలి

జిల్లా ప్రణాళికాభివృద్ధి మండలి సమీక్షా సమావేశం 18 తేది జరిగింది.

మునిసిపల్ దోపిడీ?

కమీషనర్‌గారికి రిటైర్‌మెంట్ దగ్గర పడింది; ఇంజనీర్‌గారికి బదిలీ వచ్చింది; కర్తవ్యా నియమాలు మట్టి కట్టకాని పోయే ముందే లోపల, కాంట్రాక్టర్లకు మూటలు తమ్ముకున్నారని, జరుపవలసిన జాగీరాలు మా అమేదరక కడుతున్నారని అంతా జరిగా వుంది.

రమేష్‌రెడ్డి - రూ. మీద కోరెం మందబలం రకం మునిచేమా?

నెల్లూరుకు దూసుకవస్తున్న నకిలీసారాయి రాకెట్లు?

అధికారికంగా రాకెట్ మొదలు అనధికారికంగా ఉద్యోగుల్లో నకిలీసారాయి పొట్లాలు తిరుపతి నుంచి పెద్ద సంఖ్యలో దిగుమతి అవుతున్నాయని వార్త. నిదానించి చెప్పాం!

14 మందికి జీవితఖైదు!

నెల్లూరు సమీపంలోని బొంతలి గ్రామంలో 1987 ఆగస్టు 28 తేది జరిగిన ఒక హత్యానేరంలో 14 మంది ముద్దాయిలకు జిల్లా జడ్జి శ్రీ సీతారామశర్మ యావజ్జీవిత ఖైదు శిక్ష విధించారు.

బొంతలిలో కమ్మ కులస్తులైన రైతులకు: హరిజన, యాదవ కూలీలకు వున్న కక్షలు, వైషమ్యాల ఫలితంగా 87 ఆగస్టు 27 తేది మిట్టమధ్యాహ్నం దుండి ఆదిశేషయ్య అనే యాదవ వ్యక్తిని, రైతులు కత్తులు కటార్లతో హింసించి చంపారు. ఈ దాడిలోనే, ఆదిశేషయ్యకు ఆశ్రయం వచ్చిన బెల్లంకొండ పెద్ద సుబ్బయ్య అనే హరిజనుడికి కాళ్ళు, చేతులు నరికేశారు. కారంచేడు దుర్ఘటన జరిగిన తొలి నాటి దినాలు కావడం, తెలుగుదేశం అధికారంలో వుండడం, దానికి తోను కొన్ని రైతులు కమ్మకులస్తులు కావడంతో ఈ హత్యా సంఘటన అప్పట్లో పెద్ద సంచలనం రేపింది. కాంగ్రెస్‌వారందరూ గ్రామం సందర్శించి, సభలు పెట్టి, సందడి సృష్టించారు.

ఈ కేసులో పోలీసు నేరారోపణ చేసిన ముద్దాయిలసంఖ్య పన్నెండుగు వారు వీరు.

మలినేని వెంకయ్య, మలినేని వెంకటేశ్వర్లు, రుద్రపాటి కోదండయ్య, నర్రా పుల్లయ్య, కాస ... శ్వర్, కొప్పోలు ఆదయ్య, పాపసాని వెంకటరాజు, పాపసాని రమణయ్య, పాపసాని రిబ్బి వెంకయ్య మలినేని భవీంద్ర, మలినేని సుబ్బయ్య, కాసం వెంకటేశ్వర్లు, రుద్రపాటి రమణయ్య, మలినేని శంకరయ్య. వీరందరూ హత్యానేరంలో దోషులేనని భావిస్తూ, అందరికీ యావజ్జీవిత ఖైదు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి శ్రీ సీతారామశర్మ 16 తేది తీర్పు చెప్పారు. ఈ కేసులో ప్రాసిక్యూషన్ పక్షంగా పిపి శ్రీ కె.వి. రమణయ్య, న్యాయవాది శ్రీ కాలి మధుసూదన్; ముద్దాయిల పక్షాన న్యాయవాదులు శ్రీ ఎస్. రంగనాథం, శ్రీ వీరాస్వామి నాయుడు, శ్రీ బి.వి. రమణారెడ్డి వాదించారు.

ఈదగాలి, దవటపాళెం హత్యకేసుల తర్వాత ఇట్లా సామూహిక యావజ్జీవ కారాగారశిక్షలు పడడం ఇదే ప్రథమం. గ్రామంలో ఎందుకూ కొరగాని పెత్తనం కోసం వెంపర్లాడి, ఆవేశకావేశాలు పెంచుకొని, ఒక్కతీరు మనిషితనంతో హింసకు దిగితే పర్యవసానాలు ఎట్లా ఉన్నాయో, గ్రామాలు స్మశానాలుగా మారడానికి ఈ దుర్ఘటన కళ్ళకు కడుతుంది. జీవితఖైదు పడిన ముద్దాయిలలో యువకులున్నారు, కొందరు కొడుకులున్నారు, కన్నదమ్ములున్నారు, తాపము దుడుకులున్నారు. క్షణికావేశంలో చేసిన దాడుల తప్పిదం మాటుమనేదాక, ఈ 14 కుటుంబాలనూ అనాధలుగా మార్చింది.

గ్రామాలను పెదుకాని కోపోద్రేకాలతో ఊగిపోయేవారు దవటపాళెం, బొంతలి దుర్ఘటనల పర్యవసానాన్ని అర్థం చేసుకోగల్గాలి.

బస్ షెల్టర్ రగడ

సుబేదారుపేట కూడలిలో రామమూర్తి కాంక్రీట్ బస్‌షెల్టర్‌ను అధికారులు అవ్వా...

—కొరవ 8 వ పేజీలో

నెల్లూరు ముచ్చట్లు

(1వ పేజీ తరువాయి)

యంగా కాంగ్రెస్‌వారిని ఇయన్స్పెక్టర్ జాగ్రత్తగా డాక్టర్ కె. వర్యనాధ్ విమర్శిస్తున్నారు.

ప్రాధికారులు సక్రమంగా పనిచేస్తున్నప్పుడు కల్పించిన క్లర్కు, విరామమిచ్చిన దానికి ఒకమాటచెప్పి తొలగించినంతే ఏవీడు వర్తించదు కదా!

గౌడ్ స్వంత వ్యాపారం

ఎం.వి ట్రవర్సు మేనేజర్‌గా నెల్లూరు జిల్లాలోని రైతులందరికీ తలలో నాలుకగా మెలిగిన శిద్దరామయ్యగౌడ్, ట్రాక్టర్ల ఏజన్సీతీసుకొని, స్వంత వ్యాపారం చేసుకో వడానికి బళ్ళారి వెళ్ళిపోయారు. గౌడ్ ఎం.వి ట్రవర్సు యజమానులకు నమ్మిన బంటు. రైతులకు అంగడిలో వచ్చిన దానికంటే ట్రాక్టర్ కొనేందుకు ఒప్పించ గలిగిన నేర్పరి. మాటకారి వ్యక్తి కోవరా అది ఎవరూ అకాశి-రణినిలేదు-వర్ధన్నా రావటం గ్యారంటీ!

నాట్యాచార్యుడి నిర్యాణం

ప్రముఖ నాట్యాచార్యుడు బహుముఖ ప్రజ్ఞాశాలియైన కళాకారుడు శ్రీ కోట సుబ్రహ్మణ్యశాస్త్రి 1 తేది మృతిచెందారు. శ్రీ శాస్త్రి తెలంగాణా వాస్తవ్యులు. కళాకార్ల ఐక్యమంలో నెల్లూరుకు వలస



వచ్చారు. ఈ యాభైఏళ్ళ కాలంలో ఆయన నెల్లూరులో నాట్యకళాభివృద్ధికోసం చేసిన నిర్విరామకృషి అపురూపమైనది; అనితరసాధ్యమైనది. జైహింద్ నాట్య మండలిద్వారా దాదాపు రెండువేలమందికి నృత్యంలో శిక్షణ ఇచ్చారు. సినిమానటి స్వర్గీయ సావిత్రి, ప్రస్తుత నటుడు శ్రీ చిరంజీవి, ఆయన సోదరివంటి ప్రముఖ లెందరో ఆయనదగ్గర నృత్యశిక్షణ పొందారు.

సుబ్రహ్మణ్యశాస్త్రిగారు స్వయంగా మోహినీ భస్మాసుర, భగవద్గీత, కీచకవధ వంటి ప్రసిద్ధ నృత్యనాటికలు రూపకల్పన చేశారు. తన నాట్యప్రదర్శనలకు అవసరమైన సెట్టింగులకు తానే రంగులు వేసుకునే వారు; చక్కటి గాత్రంతో పాటలు పాడే వారు; పద్యాలు, గేయాలు తానే వ్రాసు కునేవారు.

శాస్త్రిగారికి 84 ఏళ్ళ పండువయస్సు; భార్య వుంది; పిల్లలులేరు. ఆ వృద్ధ కళాకారుడి కుటుంబానికి మా ప్రగాఢ సానుభూతి.

ఆక్రోశం

సర్పిరీల పుణ్యమా అని మద్రాసు నిర్మాతలకళ్ళు నెల్లూరుపై పడింది. చాలా మంది షూటింగులు ప్లాన్ చేస్తున్నారు.

ప్రముఖ నిర్మాత, కె వి ఆర్ పరివారంలో సభ్యుడు శ్రీ ఎం. తిరుపతిరెడ్డి నావమరది శ్రీ శేషురెడ్డి 'ఆక్రోశం' అనే చిత్రనిర్మాణం తలపెట్టారు. దీనిషూటింగ్ 14 తేది ఉదయం ముత్తుకూరురోడ్డు 4 మైలు దగ్గరున్న శ్రీ పెడమారెడ్డి విద్యాధరరెడ్డి భవంతిలో ప్రారంభమైంది.

ఎమ్మెల్యే; శ్రీ జె కె రెడ్డి క్లాప్ కొట్టారు శ్రీ తిరుపతిరెడ్డి డాక్టర్ ఎం శ్రీధర్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు

కపిల్‌దేవ్, వెన్నెంపాటి హీరోయిన్లు శ్రీ రవి ఇంద్ర దర్శకుడు

నెల్లూరు బజారు

మొలగొలుకు 9672 (కొత్తవి)	2000.00
9674 (కొత్తవి)	2100.00
ఐ. ఆర్ 20 (కొత్తవి)	1700.00
ఐ ఆర్ 64 ,,	1760.00
సున్నాలు ,,	1650.00
మొలగొలుకు బియ్యం	
70 కి 280 నుంచి	320.00
బంగారు సవర (8 గ్రా.)	2660.00
వెండి (10 గ్రా.)	70.00

జిల్లావార్తలు

(2వ పేజీ తరువాయి)

రించటం గల్గితే, జిల్లాలో నక్సలైట్లకు ఇప్పట్లో పట్టుదొరికే ప్రమాదం ఏర్పడదు.

కావలి కౌన్సిల్ సిగపట్లు

31 తేది మధ్యాహ్నం జరిగిన కౌన్సిల్ సమావేశాన్ని సామూహికంగా బహిష్కరించి కావలి మునిసిపల్ అధికార్లు సిబ్బంది పట్ల సృష్టించారు అరోజు ఉదయం. దేశం కౌన్సిలర్ శ్రీ కోదండం ఆఫీసుకువెళ్ళి దావూద్‌ఖాన్ అనే గుమాస్తాను కొడికొట్టినట్లు తెల్సి. కొట్టలేదు యాదవ అర్ధంచర్చిన ఇతరార్లే కవిసినట్టు కూడా వాడుగు అన్నిందరు తమా తిప్పుతున్నారు. దీనిని సిబ్బంది అత్రీవంగా తీసుకొని, పోలీసుకు రిపోర్టు చేయడంతోపాటు, కౌన్సిల్ సమావేశాన్ని బహిష్కరించాలనే నిర్ణయం తీసుకున్నది ఈ సంగతి చేర్మెనుకు తెలియదు. మీటింగ్ మొదలయ్యే సమయానికి సిబ్బంది ఎవరూ కనపడకపోయేసరికి త్వరగా రమ్మని చెప్పిపంపారట అయినా వారు రాలేదు దానితో కౌన్సిలర్లకు రోషం వచ్చింది సిబ్బంది అందగొండులని, కౌన్సిలర్లపట్ల మర్యాద చూపడంలేదని నిందిసూ ప్రసంగాలు చేశారు. వీరిమందసంజాయిషీ కోరాలని, చర్యతీసుకోవాలని కౌన్సిల్ తీర్మానించింది. ఈ తీర్మానానికి నిరసనగా సిబ్బంది అంతా మరుసటిరోజు సామూహిక సెలవుపెట్టారు

తర్వాత రీజనల్ మునిసిపల్ డైరెక్టర్ వచ్చి ఇరుపక్షాలను శాంతింపజేసి, కౌన్సిలర్, గుమాస్తాలిద్దరిచేత క్షమాపణలు చెప్పించి రాజీ కుదిర్చివెళ్ళారు.



కలికాలం కుపర్వంలో దగ్గుపాటి రాజా, రూపా గంగూలి

భాగ్యనగరానికి నిర్మాతల వలస ప్రారంభమైంది!

ప్రభుత్వం ప్రకటించిన రాయితీలను ప్రతిస్పందించి చాలామంది నిర్మాతలు మద్రాసునుండి తరలివెళ్లడానికి సన్నాహాలుచేస్తున్నారు. సంధ్యాకర్ణపూర్తి సంస్థ నిర్మాత రిలీజర్ కార్యాలయం హైదరాబాదులోనే ప్రారంభించారు. చాలామంది హైదరాబాదులో ఆఫీసులు నెలకొల్పారు. అంతేకాదు; షూటింగ్, డబ్బింగ్, రీ రికార్డింగ్ వగైరాలు హైదరాబాద్‌లోనే జరిగి నట్లు ధృవపత్రాలు జతపర్చాలి అప్పుడే గాని సబ్సిడీల చెక్కు అందుపుచ్చుకునే సర్టిఫికేట్ సుకూడా దాఖలు చేయవలసిన అవసరం వుంది అంతేగ, అమాత్యుల ఖాతాలను సవ్యంగా రాయవలసివుంటుంది. కొందరు నిర్మాతలకు ఇదొక సమస్య

సినీ రాయితీల జి. ఓ.

మే నెలాఖరులోగా సినీ రాయితీలపై జి ఓ వెలువడకపోతే తుఫాను బాధితుల సహాయార్థం ఏర్పాటుచేసే 'స్టార్ నైట్స్' లో తారలెవరూ పాల్గొనకూడదని నిర్ణయం తీసుకోబోతున్నారని తెలిసి రాష్ట్ర ప్రభుత్వం హడావిడిగా జి ఓ ను జారీ చేసింది. అమెరికా వెళ్ళేముందు ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి చేసిన చివరి సంతకమిదే. ఈ రాయితీలవల్ల రాష్ట్రంలో నిర్మితమయ్యే తెలుగు చిత్రాలకు లాభం భారీగా వుంటుంది. గ్రామీణ ప్రదర్శన దారులుకూడా లబ్ధి పొందుతారు తక్కువ వ్యయంతో తీసిన లో బడ్జెట్ చిత్రాలకు మరిన్ని రాయితీలు ప్రభుత్వం కల్పించింది. హేతుబద్ధమైన రీతిలో వినోదపు పన్నును సవరించే లక్ష్యంతో డబ్బింగ్ చిత్రాలను మినహాయించి - తెలుగు కథా చిత్రాలకు, తక్కువ బడ్జెట్ చిత్రాలకు వినోదపు పన్నును తగ్గించినట్లు సినిమాటోగ్రఫీ, క్రీడలశాఖ మంత్రి వి. హనుమంతరావు చెప్పారు. ఆయన ఈ జి ఓ కోసం రెండునెలలపాటు అధికారులతో కలిసి ఎంతో శ్రమించారట

టి. వి. లో "దాన వీర శూర కర్ణ" ప్రసారంపై విమర్శలు

26 వారాలకంటే ఎక్కువ ప్రదర్శింపబడిన చిత్రాలనే ఆదివారాలనాడు నేషనల్ నెట్ వర్క్‌లో ప్రాంతీయ భాషా చిత్రాలలో భాగంగా ప్రసారం చేయబడతాయని జరిపిన 'దూరదర్శన్' నిబంధనల సడలింపు జరిగింది. నిడివి మరీ ఎక్కువైతే కొన్ని అనవసరమైన దృశ్యాలను తొలగించి, కుదించి ప్రసారం చేయడమూ కద్దు. కాని, మే 27 వ తేదీన ఎన్ టి ఆర్ ప్రతిష్ఠను పెంచే ఉద్దేశ్యంతో ఆయన మూడు పాత్రలు ధరిస్తూ రూపొందించిన "దాన వీర శూర కర్ణ" ఇంగ్లీషు సైటిల్స్ లేకుండా పూర్తిగా ప్రసారం చేయబడింది పైగా, నిడివి ఎక్కువగా వున్నందువల్ల 11.30కు ప్రసారం చేయవలసిన ఈ చిత్రాన్ని 10.30 నుంచే ప్రసారం చేశారు. ఇందువల్ల ఆ వ్యవధిలో ప్రసారం కావలసిన రెండు స్పాన్సర్డ్ కార్యక్రమాలు రద్దు చేయబడ్డాయి. దీనిమూలంగా ప్రభుత్వానికి రెవిన్యూ తగ్గిందికూడా. గత ప్రభుత్వం 'దూరదర్శన్'ను దుర్వినియోగం చేసిందని పదేపదే విమర్శిస్తూవచ్చిన కేంద్ర సమాచార ప్రసారాల శాఖామాత్యులు దీనికేం సమాధానం చెప్తారని తమిళనాడులోని పలు పత్రికలు తీవ్రంగా విమర్శించాయి. తెలుగు వ్యక్తియైన ఉపేంద్ర మూలంగా 'దూరదర్శన్' తెలుగుదేశ ప్రచార సాధనంగా మారిందా అని ప్రశ్నించాయికూడా. ఎన్ టి ఆర్ చిత్రాన్ని ఎంపిక చేయడంలో నియమ నిబంధనలను ఉల్లంఘించిన విషయానికి ప్రధాని వి. పి. సింగ్ ఏ సమాధానం చెప్తారని ఎదురు చూస్తున్నట్లు కూడా తెలియజేశాయి.

—తరువాయి 10వ పేజీలో

మద్రాసు సినిమా వార్తలు

విరాళమివ్వకుండా పారిపోయిన శ్రీదేవి

తుఫాను బాధితుల సహాయార్థం తెలుగు చలనచిత్ర పరిశ్రమకుచెందిన ప్రముఖులు విరాళాలు సేకరించడానికి అన్ని శ్రమ లను పడుతున్నారు. అయితే శ్రీదేవి ప్రవర్తన చాలామందికి బాధకల్గించింది "అమ్మగారు మేకప్‌ వేసుకుంటున్నారు, కాస్సేపట్లో వస్తారు కూర్చోండి" అన్నారట. శ్రీదేవి ఇంటికివచ్చిన ప్రముఖులతో. అవ్యక్తి కాసేపయ్యాక మళ్ళీవచ్చి "అమ్మగారు తలకు నూనె పెట్టిస్తున్నారు" అర్థంగంటసేపు రావటానికి కనీసం గంటసైనా పడుతుంది ఈలోగా మీరు వేరేపనైనావుంటే చూసుకు రమ్మన్నారు" అన్నారట. అలాగే ఆ ప్రముఖులు వెళ్ళి, మూడుగంటలలోనే తిరిగొచ్చారు. కాని, "అమ్మగారు ఇప్పుడే బయటకువెళ్ళారు" అని సమాధానం రావటంతో ప్రముఖులు నిర్ఘాంతపోయారు. గతంలోకూడ శ్రీదేవి ఇలాగే లక్షరూపాయల విరాళం ఇస్తానని చెప్పి మూడుసార్లు తిప్పించుకుని ఇవ్వలేదు. ఇప్పుడు ఆమే ఇంట్లో వుండి లేదని చెప్పించడం ఎంతకైనా బాధగా వేస్తుంటుంది. తాను నేడీ ఉన్నతస్థితికి రావడానికి కారకులైన ప్రజలు పెను తుఫాను తాకిడికి అష్టకష్టాలు పడుతున్నప్పుడు వారిని ఆదుకోవలసిన బాధ్యత ప్రతి తారకూ వుంది ఈ విషయాన్ని శ్రీదేవి విస్మరించరాదు.

విజయనిర్మల "శనిమహిమ"

విజయనిర్మల "శని మహిమ" అనే సోషియో పౌరాణిక చిత్రాన్ని స్వీయ దర్శకత్వంలో నిర్మిస్తారు ఇదికూడా ఏదో సంచలనం కలిగించే ఇతివృత్తమట.

"ఏరువాక"లో నలుగురు నాయికలు

కృష్ణ హీరోగా నెల్లూరీయుడు పి చంద్రశేఖరరెడ్డి కథ,దర్శకత్వంలో తయారయ్యే "ఏరువాక" గ్రామీణ చిత్రంలో నలుగురు కొత్త నాయికలను పరిచయం చేయబోతున్నారు సత్యానంద్ సంభాషణలు రాస్తున్నారు. త్వరలో షూటింగు ప్రారంభం కానుంది. గ్రామీణ నేపథ్యంగల కథావృత్తాలను తెరకెక్కించడంలో చంద్రశేఖరరెడ్డి దిట్ట

జూలై నెలలో దాదాపు 10 చిత్రాలు

తుఫాను బాధనుండి ప్రజలు తేరుకున్నారన్న భావంతో దాదాపు పదిమంది చిత్ర నిర్మాతలు తమ చిత్రాలను విడుదల చేయడానికి హడావిడి పడుతున్నారు. నాగార్జున నటించిన 'నేటి సిద్ధార్థ', కె విశ్వనాథ్ దర్శకత్వం వహించిన "సిరిమువ్వల సింహనాదం", సుమన్ నటించిన 'బైరీదాదా', విజయశాంతి 'కర్తవ్యం', ఇంకా 'నవయుగం, సాహసపుత్రుడు' వగైరా చిత్రాల విడుదలకు సన్నాహాలు జరుగుతున్నాయి.

రాజకీయాల రొచ్చుకు అద్దంపట్టిన 20 వ శతాబ్దం

ఇరవయ్యో శతాబ్దపు కాలపరిమితి సమాప్తి కావస్తూవుంది. ఇరవై ఒకటవ శతాబ్దపు ప్రవేశానికి కాలం సమీపిస్తూ వుంది. ఇరవయ్యో శతాబ్దానికి మంచిపేరు లేదు. దీనికి కారణం ఈనాటి ప్రజలు. ఇరవై ఒకటవ శతాబ్దం, మంచికి మారు పేరు కావాలి ఈ బాధ్యత రేపటి పౌరుల మీద వుంది. అందుకే, ఇరవై ఒకటవ శతాబ్దానికి స్వాగతంపలికి దాన్ని ఆదర్శవంతంగా మలిచే బాధ్యత ఒక పిల్లవాడికి అప్పగించి 20వ శతాబ్దపు చంద్రం జైలుకు పోతాడు

ఈ సన్నివేశం కోడి రామకృష్ణ దర్శకత్వంలో విజయకుమార్ నిర్మించిన "20వ శతాబ్దం" చిత్రం చివరిభాగంలోనిది ఈ సందేశం దేశ ప్రజలందరికి అమూల్య సంపద.

చంద్రం ఇరవయ్యో శతాబ్దంలో పుట్టి పెరిగినవాడు. అన్యాయాలు, అక్రమాల నరకంలో నలిగినవాడు. కొంత చెడుతనాన్ని, కొంత మంచితనాన్ని తనలో ఇముడ్చుకున్నవాడు. తనకి సూర్యం ప్రాణస్నేహితుడు సూర్యం నిలువెల్లా

చిత్ర సమీక్ష

గ్రిద్దలూరు గోపాలరావు

చెడ్డతనం నింపుకున్నవాడు. డబ్బుమీద ఆశ, పదవిమీద వ్యామోహం పెంచుకున్నవాడు. డబ్బుకోసం స్మగ్లింగు, మత్తుమందుల వ్యాపారం, ఇతర ఎన్నో సంఘవిద్రోహకచర్యలు తోడుగా చేస్తాడు. పదవికోసం ముఖ్యమంత్రిగావున్న తన తండ్రినే హత్య చేసి ఆ స్థానం తాను ఆక్రమించచూస్తాడు చంద్రంగూడా స్మగ్లరే. అయినా సూర్యం అవలంబించే తీవ్రతనుసహించలేక చంద్రం సూర్యాన్ని హతమార్చి జైలుకుపోతాడు.

అన్నిరకాల దుర్మార్గాలకు, రాజకీయ రొచ్చుకు ప్రతిరూపమైన సూర్యాన్ని హతమార్చటం, చంద్రం జైలుపాలు కావటం అంటే, ఇరవయ్యో శతాబ్దంలో ప్రబల్యతిస్తున్న పాలాహలాన్ని అంతం చటమే అనుకోవాలి.

ఈ చిత్రంలోని ప్రతి దృశ్యంలోను రాజకీయాలు చోటుచేసుకున్నాయి. ఇవి

నెల్లూరు సబు కోర్టులో

E. P. No. 13 of 81 — O. S. No. 139 of 72

చిన్ని వెంకటసుబ్బయ్య — డి. హో.

Vs.

1 యరగుడిపాటి కామేశ్వరమ్మ వగైరా — జె. డి. ఎస్.

క్రింద వివరించిన షెడ్యూల్ దాలాకు స్థిరాస్తిని డిక్రీ బాకీగాను 20-8-90 తేది పై కోర్టులో ఉ॥ 10.30 గం॥ నుండి సా॥ 5 గం॥ లోగా బహిరంగ వేలము వేయబడు. కొనదలచినవారు పాటలు పెట్టు కొనవచ్చును.

— షెడ్యూలు —

నెల్లూరు రి॥ డి॥ ఇలాకా, నెల్లూరు స॥ రి॥ లో చేరిన నెల్లూరు టవున్ రామాజీపేట దక్షిణపు ప్రేజింలో ప్రతివాదులకు హక్కుకలిగి ప్రతివాదుల స్వాధీనాముభవములోవున్న మునిసిపల్ డోరు 870 (పాతది) వార్డు 11 (పాతది) కొత్త వార్డు 17, డోరు 16 గల మిద్దె పెంకుటిల్లు ఇందుకు సంబంధించి ఖాళీ స్థలంకు హద్దులు : తూ॥ కానుకేం క్రిష్ణారావుగారి ఇల్లు, గుండాల వెంకటసుబ్బారెడ్డి ఇల్లు ఖాళీ స్థలం కొంతవరకు, దక్షిణం గుండాల సుబ్బారెడ్డికి ప్రతివాదులకు మధ్య వున్న గోడ కొంతవరకు ప్రతివాదుల స్వంత గోడ కొంతవరకు, పల్లోలు లలితమ్మ ఇల్లు ఖాళీ స్థలం కొంతవరకు, ఉమ్మడి దారి కొంతవరకు నర్మదా సరోజనమ్మ ఇల్లు ఖాళీ స్థలం కొంతవరకు, రాజారామ కృష్ణయ్య ఇల్లు కొంతవరకు, ప్రతివాదులకు ప్రతివాదులకు ఉమ్మడి పరసందు, ఈ హద్దుల మధ్యగల మిద్దె పెంకుటిల్లు వెనుక ముందు వరండాలు సహా కట్టుబడి సుమారు 60 చ॥ లేక 884.445 చ॥ మీ॥ మున్ను ఇందుకు సంబంధించిన కిటికీలు ద్వారబంధనములు వగైరాలున్నూ పై కట్టు అనుగు స్థలము ఇందుకు సంబంధించిన ఖాళీ స్థలం 187 చ॥ లే॥ 016 398 చదరపు మీటర్లు

డి. హో. విలువ రు. 60000/- — కోర్టువారి విలువ రు. 300000/-

—పి. వి. రమణారెడ్డి
డి హో అడ్వకేటు

శివారెడ్డి పద్యాలు

జనవ పున్నయ్య

కల్యాణమహమ్మ కాంగ్రేసు పదవిపోతె
[illegible]
పోత్తి నీవు, నేను పోతాము జనగాని
[illegible]

[illegible]
[illegible]
కాంగిరేసు [illegible]
[illegible] నాకు, నీకు అన్ని తెలుసు!

కాంగిరేసు పెద్ద [illegible]
[illegible]
అన్ని తెలిసి నీవు [illegible]
[illegible]

[illegible] కాంగ్రేసులో [illegible]
[illegible]
[illegible]
[illegible]

ఆటపాటలన్న

ఆటపాటలన్న, ఆ [illegible]
[illegible]
[illegible]
చెప్పరావిరేదా [illegible]!

కిడ్నీ దెబ్బ

కిడ్నీ దెబ్బ, [illegible]
మంత్రివెన్న ముఖ్యమంత్రి అయ్యె!
[illegible], నూతులైన [illegible]
[illegible], చెన్న [illegible]!

వి. పి. సింగు

[illegible]
[illegible]
[illegible]
వి. పి. సింగు! [illegible]!

హేమంత శ్రీధర లక్ష్మీకిరీష

[illegible]
[illegible]
[illegible]
[illegible]!

ఆదాల లత, అజయ్‌కుమార్

[illegible]
[illegible]
[illegible]
[illegible]!

ముంగమూరు లత
కొండాస్వామిరెడ్డి

అందగాడు వరుడు, అమ్మాయి పట్టాను,
ఎన్ని వరుల స్వీట్లు, ఎంత వున్న!
[illegible]
[illegible]



డా. మర్రి చెన్నారెడ్డి
ముఖ్యమంత్రి
ఆంధ్రప్రదేశ్

మే 1990లో తుఫానుకు గురైన బాధితుల సహాయార్థం రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న తక్షణ చర్యల వివరాలు

జూన్ 1 వరకు

క్రమ సంఖ్య	జిల్లా పేరు	ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించిన గ్రామాల సంఖ్య	సురక్షిత ప్రాంతాలకు తరలించడానికి తయారు చేసిన బృందాల సంఖ్య	సురక్షిత ప్రాంతాలకు ఉపయోగించిన లారీలు/ ట్రాక్టర్లు/ఇతర వాహనాల సంఖ్య	సురక్షిత ప్రాంతాలకు తరలించిన ప్రజల సంఖ్య	నిర్వహించిన సహాయ శిబిరాల సంఖ్య
1	2	3	4	5	6	7
1)	కృష్ణా	65	752	181	95,904	224
2)	గుంటూరు	44	928	100	45,000	72
3)	తూర్పుగోదావరి	21	85	70	1 98,000	358
4)	పశ్చిమ గోదావరి	20	84	65	22 000	169
5)	విశాఖపట్నం	186	45	129	1,85,000	88
6)	నెల్లూరు	82	145	120	80,000	70
7)	ప్రకాశం	109	80	180	64,461	97
8)	విజయనగరం	-	-	-	18,500	25
9)	శ్రీకాకుళం	-	-	-	10,000	-
	మొత్తం	546	2019	745	6,51 865	1098

తేది 31-5-1990

క్రమ సంఖ్య	జిల్లా పేరు	తుఫాను తాకిడికి గురైన మండలాల సంఖ్య	తుఫాను తాకిడికి గురైన గ్రామాల సంఖ్య	తుఫాను తాకిడికి గురైన ప్రజల సంఖ్య	మరణించినవారి సంఖ్య 18వ తేది వరకు	18వ తేదితర్వాత	ఎక్స్‌గ్రేషియాపొందిన వారి (రూ. లక్షలలో) సంఖ్య
1	2	3	4	5	6(ఎ)	6(బి)	7
1)	కృష్ణా	40	971	20.29	168	50	5 88 (226 కేసులలో)
2)	గుంటూరు	57	618	28.65	302	41	11.17
3)	తూర్పుగోదావరి	57	707	12.82	92	18	8.65 (82 కేసులలో)
4)	పశ్చిమగోదావరి	46	754	8.25	86	5	1.11 (41 కేసులలో)
5)	విశాఖపట్నం	48	820	6.75	124	38	8.14 (90 కేసులలో)
6)	నెల్లూరు	16	184	8.00	4	—	—
7)	ప్రకాశం	26	305	8.00	47	—	1.48
8)	విజయనగరం	11	110	3.00	10	2	0.82 (10 కేసులలో)
9)	శ్రీకాకుళం	11	90	2.00	7	-	0.26 (7 కేసులలో)
10)	ఖమ్మం	28	601	0.56	19	1	0.60 (12 కేసులలో)
11)	మహబూబ్‌నగర్	-	-	-	1	-	0.05 (1 కేసు)
12)	వరంగల్	-	-	-	1	-	-
13)	నల్గొండ	-	-	-	4	-	0.14 (4 కేసులలో)
14)	కర్నూలు	-	-	-	2	-	-
	మొత్తం	330	5160	77 81	817	150**	30.30 లక్షలలో

** ఈ విషయమునకు సంబంధించిన తదుపరి విచారణ ఉన్నత అధికారులచే జరుపబడును

—[illegible] 9 వ పేజీలో

తేది 01-06-1990

పంచాంగం

ముహూర్తములు

17 తేది ఆదివారము ఉదయము 4.30 గంటలకు వృషభలగ్నమున వివాహము

జూన్ నెల తిథులు

జ్యేష్ఠ మాసము

16 శని అష్టమి సా. 5.00 గం.వ.
17 ఆది నవమి సా 8.14 ,,
18 సోమ దశమి ప. 1.30 ,,
19 మంగళ ఏకాదశి ప. 11.00 ,,
20 బుధ ద్వాదశి ఉ. 8.30 ,,
21 గురు త్రయోదశి ఉ. 6.00 ,,
చతుర్దశి రా. 3.30 ,,
22 శుక్ర అమావాస్య రా. 1.10 ,,

-స్వయంపాకుల శ్రీనివాసులు ఎం. ఎ.

ఆత్మకూరు డి. ము. కోర్టులో

O. S. No 26/89

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా -వాది.

Vs

1. పెద్దేటి వెంకటమ్మ వగైరా.

-ప్రతివాదులు

To.
1) పెద్దేటి వెంకటమ్మ W/O రామయ్య
2) యాసా నర్సమ్మ W/O. నర్సయ్య
అనువారలకు.

పై వెంబడిన వాది మీపై దావా వేయగా మీకు నోటీసు నిమిత్తం 28-6-90 తేదికి వాయిదా వేయబడి వున్నది. కనుక మీరు ఆరోజు పగలు 10.30 గం. పై కోర్టులో హాజరై మీకుగల ఆక్షేపణలను తెల్పుకోవలసినది. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

యస్. మహదేవరెడ్డి.
వాది అడ్వకేటు.

In the Court of the Principal District Munisif Nellore.

O. S. No. 562 of 1989

Bachu Ramanaiah -Plaintiff

Vs

Dasari Panduranga Rao -Defendent

To
Dasari Panduranga Rao
S/o Venkaiah
Record Assistant,
District Police Office,
Nellore
Door No. 23/923,
Fathekhan pet, Nellore

నెల్లూరు బిట్-1 సర్వే నం. 2155, ప్లాట్ నం. 67 మరియు 68లోని [illegible] తనకు వెంటనే [illegible] విక్రయ పత్రము వ్రాసి రిజిష్టర్ చేయుమని కోరుతూ పై వాది మీ మీద వేసిన దావా మీకు నోటీసు నిమిత్తం 9-7-90 తేది వాయిదా వేసి వున్నారు. పై తేదిన 10-30 గంటలకు సదరు కోర్టులో నేరుగా గాని అడ్వకేటు ద్వారాగాని హాజరై మీకేమయిన అభ్యంతరాలు ఉన్నచో తెలుపుకొనవలసినది. లేనిచో మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

-వి. [illegible]
వాది తరపు అడ్వకేటు

50 ఏళ్ల క్రితం

(3 వ పేజీ తరువాయి)

చేసెందుకు మే పెరుగబెన్నరు
వింతటి గాలివాన కా
కన్న వవంబరందు విరిగో
వరమూడు సంవత్సరాలకు
రే వెన్నెలో డుచుండు మతిఖ్యంతి
పిట్టల కాలమందు మా
కూపల కూరుబాప కృషికర్
ఠమాన్నరు ముగ్గావర్పితో
పొరలోవత్తు పాసిపోయినసీల
తొలములోరాలియు లోయవరర
కున్నల కయ్యలో కూలిపోయెను నాని
గడ్డివాములు గొలుకంవుగాడై
కేసరిపైకులో గింజలన్నను రాలిపోయి
రీపురుగట్టలోకి యుంతె
పులవల కళ్ళాన మొలకలెత్తెను పొట్టు
పిల్లిపీసరయాకు కుళ్ళిపోయె
అరటితోటలు నుగ్గునూచయ్యె నింక
చెట్లు తీవింతు వకువుం నేమిజేతు
యమునిపురినేని నీరజాయక దొంతు
మాన్య ఉదారకేమి నమస్కరింతు
భయపడనోకింత

యమకటార్యులమునకు
కాని బంధురాలతు వికారమున
దర్శనము నన్ను మత్రకాంతము గలది
స్వేర సంచారిగా త్రుతినీయు వయ్యా!
గ్రొత్త మేకలమంచిల గాలిపోయి
రోకిక్రలు బలమువేయని గొల్ల
వారలేగు నీదు జీవాని కేవ్వు
నేదపించుటె నీకిను వేదుకేమొ
పతిత సర్వాంగశ్వేత పరిష్వంగమందు
తనువుమరచిన ప్రియవల్లభుని పిలాన
తానె కౌగిటనొప్పు రసాల గున్న
వనమ మొదలంటుగూల్చి దేమందునింక
పత్రములరాల్చి కొమ్మల వట్టిదర్చి
కొమ్మలవిరిల్చి నులిమి
మూలమ్ము తరుల
జీర్ణవదజేయ నీకెట్లు చేతులాడె
క్రూర మృగయందు నీకన్న
కొంతమేలు
పొలు ఫలితంబు సర్వనాశన మొనర్చి
ఏమి బెదరింతువోయి మమ్మింక నురిమి
యొద్ది కాననేని పరిమితి యుండవలదె
సామ్యవాదంబె మాకు సలాము నీకు

రాజధాని రాజకీయాలు

(మొదటి పేజీ తరువాయి)

ఎన్. టి. రామారావు ఆయన బృందం ఒకవైపున చెన్నారెడ్డిని కొరుకుల పాల చేయ ప్రయత్నిస్తున్నారు. కాని తమ శిబిరం గురించిన సామెతను మర్చిపో తున్నారు. చంద్రబాబునాయుడు, వెంకటేశ్వరరావు అల్లుళ్ళ పాలన అధికారంలో వుండగా సాగినదానినే విమర్శ వస్తుంది. అయినా ప్రతిపక్షంలోనూ వారే ప్రధానంగా వున్నారు. వెంకటేశ్వరరావు కొంత తగ్గి వున్నా చంద్రబాబునాయుడు వీరవిహారం చేస్తున్నారు. ఇలాంటివారంతా మళ్ళీ తెర పైకి రావాలనుకుంటున్నారు. పదవిలో వున్నవారికి ఇలాంటి విమర్శలు వినిపించవు కనిపించవు. రాజకీయాల్లో సిగ్గు, మానాభిమానాలు వదిలేశారు గనుక ఎవరేమనుకున్నా సరే, వంశపారంపర్యం ఇలానే సాగుతున్నది. రాజరికం, ఫ్యూడలిజం లక్షణాలు ప్రజాస్వామ్యంలోనూ సాగిస్తున్న మన రాజకీయ నాయకులం దీమకు జోహార్లు! ★

జనవాణి

(6 వ పేజీ తరువాయి)

చెల్లించే ఆఫీసులో వినియోగదారులకు తగిన వసతులే ప్రదర్శించరు. బిల్లులు కట్టడానికి వచ్చేవారు బారులు తీరి, ఎండకు ఎండి వానకు తడుస్తున్నారు. నీడనిచ్చే షెడ్ కూడా లేదు. కొందరు వినియోగదారులు ఒకేసారి బిల్లులు కార్డులు తెచ్చి కట్టుకుంటూ ఉండటం వల్ల ఫలితంగా క్యూలో నిలబడేవారికి గంటల తరబడి సమయం వ్యర్థమౌతున్నది. అందువల్ల సంబంధిత అధికారులు ఈ అసౌకర్యం గమనించి బిల్లులు ఆఫీసు వసతులున్న వేరే భవనానికి మార్చడమో లేక అక్కడే ఎండకు, వానకు రక్షణ కల్పించడమో చేయాలి!

నెల్లూరు — ఎ. మునికుమార్

(8 వ పేజీ తరువాయి)

క్రమ సంఖ్య	జిల్లా పేరు	పూర్తిగా దెబ్బతిన్న ఇళ్ళ సంఖ్య 1	చెల్లించిన మొత్తం (రూ. లక్షలలో) 2	పాక్షికంగా దెబ్బతిన్న ఇళ్ళ సంఖ్య 3	చెల్లించిన మొత్తం (రూ లక్షలలో) 4	దెబ్బతిన్న మొత్తం ఇళ్ళ సంఖ్య 5 (1+3)	చెల్లించిన మొత్తం (రూ. లక్షలలో) 6 (2+4)
1)	కృష్ణా	1,92,284	898.03	2,06,814	387.00	3 990 78	1,285.00
2)	గుంటూరు	3,02,117	1,510 58	2,45,930	491 40	5.480.47	2,001.98
3)	తూర్పుగోదావరి	29.952	149 76	80,849	160.68	1,10,291	810.44
4)	పశ్చిమగోదావరి	10,440	52.2	1,06,261	212.52	1,16,701	264 72
5)	విశాఖపట్నం	36,700	183.50	80,401	160.80	1,17,101	344 80
6)	నెల్లూరు	435	2.17	959	1.91	1,394	4.08
7)	ప్రకాశం	21,424	107.12	55,387	110.77	76,811	217 89
8)	విజయనగరం	3,696	18.48	26 540	53 06	30,236	71 56
9)	శ్రీకాకుళం	4.247	18.55	12.307	22.03	16,554	40 58
10)	ఖమ్మం	1.419	7.09	10,401	20 80	11,820	27.89
	మొత్తం	6,02 694	2,947,45	8.25,389	1,620.99	14 28 033	4,568.42

క్రమ సంఖ్య	జిల్లా పేరు	ప్రతి కుటుంబానికి 20 కిలోల బియ్యం పంపిణీ — కుటుంబాల సంఖ్య 7	పరిమాణం టన్నులలో 8	విలువ లక్షలలో 9	వస్త్రాల పంపిణీ చేసిన కుటుంబాల సంఖ్య 10	పంపిణీ చేసిన వస్త్రాల విలువ (రూ లక్షలలో) 11	వంటసామగ్రి పొందిన కుటుంబాల సంఖ్య 12	పంపిణీ చేసిన వంటసామగ్రి విలువ (రూ లక్షలలో) 13	చెల్లించిన మొత్తం (లక్షలలో) 14
1)	కృష్ణా	4.24,000	8,480.00	388 70	4.18,000	4,18,00	4.18,000	4 18 000	2818 80
2)	గుంటూరు	6,42,911	6,429 11	270.02	51,250	51 25	51,250	51.25	2874.50
3)	తూర్పుగోదావరి	1,10.291	2,220.58	88 55	1,10,291	110.29	1,10 291	110.29	814 57
4)	పశ్చిమగోదావరి	1,33 282	2,665.64	104 90	1,18,477	118.47	1,18.477	118.47	606 57
5)	విశాఖపట్నం	1,17,101	3,368.00	155.45	26,642	26 642	38,400	38.40	584 79
6)	నెల్లూరు	1.394	27.88	1.05	1.394	1.394	1,394	1 39	7 91
7)	ప్రకాశం	1,28,128	1,650.00	62.30	57,390	57.39	81,990	81.99	419 57
8)	విజయనగరం	30,236	604.72	23.04	30.236	30.236	30,236	30.23	155.07
9)	శ్రీకాకుళం	16,448	207.77	7.17	14.68	414.884	11,743	11.74	74.17
10)	ఖమ్మం	11,820	336.40	8,86	11,820	11.82	11,820	11.82	59.89
11)	మహబూబ్‌నగర్	-	-	-	-	-	-	-	-
12)	వరంగల్	-	-	-	-	-	-	-	-
13)	నల్గొండ	-	-	-	-	-	-	-	-
	మొత్తం	16,15,606	26,408,10	1049.54	8,35,184	835,16	8,26 601	868 58	7.495.84

మీ విరాళాలను ముఖ్యమంత్రి సహాయ నిధికి మాత్రమే పంపండి.

In the Court of the District Munsif Adoni
E. P. No, 117 of 88 In
O. S. No. 104 of 86
Between
K. Babu -D. Hr.
Vs.
B. Sathyanarayana -J Dr.

Whereas the above named D. H. has brought the J. D's schedule mentioned properties for sale to recover the Decree amount. The sale is posted to 22-6-90. Those who are willing to purchase, they may participate in the court aucion at 10.30 a m

Schedule

Lands situated in Kurnool Regn Dt Adoni Sub Regn Dt Kuppagal village Govt. Dry with the following details.

S. No. 52 out of, Extent. 1,83 (Hc.0.732) Boundaries East : Mallikarjuna land, West : Narasappa land, North: K.Narasayya South: M. Ramayya.

S. No. 48 out of, Extent. 1.91, Hc, 0.764, ast : Narasamma, West Pompa Reddy, North : K Narasappa, South : Chinnodu

-P. Sreenivasa Moorthy, Advocate, Adoni

సణుగుడు

(4 వ పేజీ తరువాత)

చదివనాలో ఇమికలంత తాళేవాడు. కాకా తాకొలిపిడా ఫన్నాడు.

చదువుపై శ్రద్ధఉంటే దానికి విలువైన ఒకకే. కానీ ఆ మాట ఎవరికైనా చెప్పు కాని కావలసింది తప్ప, తనకులాడు కాని ఎవరూ ఆలోచించరు. అన్యులు ఎక్కడకోసవడానికి ఎవరికీ పూనిస్తా ఇంగ్లీషు చదువుపై మోజు ఉన్నా కల్పి పెట్టుకోవడం ఎవరి తరమూ కాదు. అన్నదే కంప్యూటర్ల యుగంలో మనుగడ, జాతీయం చెక్కుచెదిపే అనుభ గురించి మాట్లాడడం కోటసిలోకి రాకెట్ ప్రేల్చు దానికి రావాకాలం చూడడమే. మంటాయి, కింగ్ యాదవ్ వంటివాడు చెయ్యమంటే ముఖ్యమంత్రులైనా ఇంగ్లీషు స్కూళ్ళను మూతవేయించడం అసాధ్యం. వారిట జాతిపై కక్షతో ప్రతిచుకాను వేసిపోయిన కథ అది.

ఇందులో ప్రభుత్వం తప్పు కూడా లేకపోలేదు. ఎవరికి అంటే ఏమిటో తెలియకుండానే అమెరికాలో డాక్టర్లు, ఇంజనీర్లు, సైంటిస్టులు తయారవుతున్నారు; రష్యా అభ్యాసానికి ఇంగ్లీషు చదవడం రాదు, మాట్లాడవలసిరాదు. రష్యాగాని, చైనా గాని, జర్మనీగాని, జపాన్గాని- అణు శాస్త్రం, రోదసీ శాస్త్రంకూడా తమ భాషలోకే తెచ్చుకుంటాయి; వాటికిపుస్తకాలుంటాయి. పరభాషతో వారికి పనిలేదు.

రైల్వే రైజర్వేషన్ కూడా ఇంగ్లీషులో తప్ప దొరకదు మనకు. మన ప్రభుత్వాలు మనకు చేసిపెట్టిన ఉపకారం అది. విద్యా వ్యాపారస్తులకైతే అది మహోపకారమే.

ఎల్ కె జీ లో సీటుకు వెయ్యనుంచి రెండువేల దొనేషన్ మామూలైపోయింది. మద్రాసులోని ఒక స్కూలులో యాభై వేల మారుపట్టి ఇమ్మంటున్నారట ఇంకా. అదువేల దొనేషన్ అనేది సిటీ స్కూళ్ళలో సర్వసాధారణమైపోయిందట ఐదువేలు, పదివేలు కట్టించుకొనేవి పిల్లలు క్రింద జమౌతున్నాయి. వెల్లారీయులు అదృష్టం-అక్కడంతగా ఎదగలేదు మన స్కూళ్ళు. రెండువేలకే సంతృప్తిపడిపోతున్నారు.

ఒక పిల్లవాడిని టౌనులోని పేరున్న స్కూలులో చదివించాలంటే-రిక్షా, గన్ను, టూ్యషను, పీజులు వగైరాలన్నీ కలిపి వాలుగువందలైపోతున్నది. యూనిఫారాలు పుస్తకాలు, బూట్లకు ఏటా రెండు వేలు పైగా బిలుము పడుతోంది. వెయ్యి, పది హేను వందల జీతంపైన, బాడుగిళ్ళలో బ్రతికే మధ్యతరగతి ప్రజలు తమపిల్లలను చదువుకోసం ఎంతటి త్యాగాలకు సిద్ధ పడాల్సి గ్రహించుకోవాల్సిందే! ఏది ఏమైనా పంపడానికి మనసు ఒప్పదు, పబ్లిక్ స్కూళ్ళలో చదివించే స్తోమత వుండదు. రెండింటిమధ్య త్రిశంకుస్వర్గంలో వ్రేలాడాల్సిందే! అంటూ తినకుండే ఏ ఎస్టేట్ ఈ అప్పు తీరించగలదు-చెప్పండి!

పేరుకు ఇంగ్లీషుస్కూళ్ళతప్ప, పిల్ల వాడస్తే ఇంగ్లీషుముక్క రావడంలేదు పిల్లలకు 8 తరగతి పబ్లిక్‌స్కూల్ విద్యార్థికి హిందూ పేపరిచ్చి చదవమంటే, ముఖం వ్రేలాడేసే పరిస్థితి. చెప్పేఅయ్యోరమ్మకే ఇంగ్లీషులో మాట్లాడవలంరాదు-పదవ తరగతో, ఇంటర్మీడియెటో చదివి రెండువందల పాతిక జీతంపై పనిచేసే పంతులమ్మను ఇంగ్లీషులో మాట్లాడమంటే ఎట్లాకుదుర్తుంది.

రెండవ తరగతి నుండే టెక్స్ట్‌బుక్ ప్రక్కన పారేసి, క్వెశ్చన్, ఆన్సర్‌లు బట్టీపట్టిస్తున్నాయి సెంట్రల్ స్కూళ్ళు, పబ్లిక్ స్కూళ్ళు. ఆ క్వెశ్చను, ఆన్సరు తప్ప మరొకటి అడిగితే పిల్లకాయలు నోర్లు వెళ్ళబెడుతున్నారు. ప్రపంచజ్ఞాన మన్నది బొత్తిగా రావడంలేదు. స్వయం కంపై ఆధారపడే ఆత్మవిశ్వాసం పిల్లలలో పూర్తిగా లోపిస్తున్నది.

రాష్ట్రంలో ఇన్ని పబ్లిక్‌స్కూళ్ళు వున్నాయికదా. ఇంటర్మీడియట్‌లోనో, ఐ ఎ ఎస్ మెడిసిన్ ఎంట్రెన్స్‌లోనో, ఐ ఎ ఎస్ పరీక్షల్లోనో టాప్ ర్యాంకులు పొందినట్లు మనం ఎప్పుడూ వినలేదువల్ల నాగార్జున, కాకతీయాల్సి రెసిడెన్షియల్ స్కూళ్ళ పిల్లలప్ప- హైదరాబాద్ పబ్లిక్‌స్కూలు, గన్నవరం పబ్లిక్‌స్కూళ్ళ పిల్లల వినరా లేమి మామూలు బడులలో, కాలేజీలలో చదివే విద్యార్థులు, ర్యాంకుల విషయంలో పికకోవమానంగా, పీరివిమించి వో యి వస్తున్నారుకదా!

విద్యావాతావరణం కల్పిస్తే, చదువు పట్ల ఆసక్తిని పసరులను పెంచగల్గితే ఏభాషఅయినా, ఏస్కూలుఅయినా విద్యార్థుల ప్రతిభకు అటంకంకాదు. ఆ విషయం తల్లిదండ్రులకు అర్థంకాదు. ★

ఉపగ్రహాలు

(4వ పేజీ తరువాత)

తెగుళ్ళు గిగుళ్ళు సోకివున్నాయా అన్నది కూడా ఉపగ్రహం కనిపెట్టబోతున్నది హర్యానాలో గోధుమపంట దిగుబడిపై వేసిన అంచనాలు ఖచ్చితంగా సరిపోయా యట. దాన్నిప్పుడు దేశవ్యాప్తం చేయ బోతున్నారు.

ఏప్ గ్రామంలో కరువు పరిస్థితులు నెలకొనివున్నది; ఎక్కడెక్కడ బావులు ఎండిపోతున్నది, బావులో చెరువులో నీరు తగ్గుతున్నది ఉపగ్రహాలు గ్రహించి వారానికి రెండుసార్లు వివరాలు పంపు తున్నది. వాటిని జిల్లా కలెక్టర్లకు అంద జేయబోతున్నారు వరదలు తుఫాన్లు వచ్చినపుడు ఎన్నిగ్రామాలు ముంపుకు గురైంది, పిపిపంటలు దెబ్బతిన్నది, ఎన్ని ఇళ్ళు కూలింది ఉపగ్రహం ఖచ్చితంగా అంచనాలు అందజేయనున్నది.

అడవులవిస్తీర్ణమెంత, ఏఏ ప్రాం తంలో చెట్లునరికి అడవులు పాడుచేస్తు న్నారు వంటి సమాచార సేకరణ ఉప గ్రహానికి మంచినీళ్ళప్రాయం హిమాల యాంలో మంచుకరిగి ఎంతనీరు నదుల్లోకి ప్రవేశించబోయేది ఏప్రెల్ మొదటివారం లోనే ఉపగ్రహం సమాచారం అందించిం దట భాక్రానంగల్ ప్రాజెక్టులోకి వచ్చిన నీటిపరిమాణం, ఉపగ్రహం అంచనావేసిన పరిమాణాలకు కేవలం రెండు శాతం తేడా వచ్చిందట.

ఇవన్నీ భూమిపైన కళ్ళకు కన్పడే విషయాలు. కానీ ఉపగ్రహం కళ్ళు మాత్రం నేలను, నీళ్ళను చీల్చుకొని పాతాళాన్నిసైతం స్పష్టంగా చూడగల్గు తున్నాయి. ప్రయోగాత్మకంగా గుజరాత్ తీరంలో సముద్రంలోని ఏఏ భాగంలో చేపలు, రొయ్యలు ఎక్కువ వున్నాయో అంచనావేసి, పట్టపువాళ్ళకు చెప్తే మొదట వారు శాస్త్రవేత్తలను చూసి నవ్వారట. అయితే, ఉపగ్రహం గుర్తుపెట్టినభాగంలో వలలువేసి చూసేసరికి వారికి మతిపోయి నంత పనైంది. అది చెప్పినదగ్గర కొల్ల లుగా మత్స్యసంపద వలలకు చిక్కింది. ఇప్పుడామత్స్యకారులు రోజూ ఉపగ్రహం సమాచారంకోసం ఎదురు చూస్తున్నారట. సముద్రం ఉపరితలంపైన నీటి ఉష్ణోగ్రత ఆధారంగా ఉపగ్రహం ఈ అంచనాలు వేస్తున్నది.

భూగర్భజలం విషయంలో ఉపగ్రహం అంచనాలు 90 శాతం వరకు సరిపో తున్నాయి. అది చెప్పిన ప్రాంతంలో బావిత్రవ్వితే తడగేపుడడంలేదు. భూ అంతర్భాగంలో నీటి ప్రవాహాన్ని అది గుర్తించగల్గుతున్నది. మారక ద్రవ్యాలకు దాకే గంజాయి వంటి తోటలు ఎక్కడెక్కడ సాగుచేస్తున్నది కనిపెట్టడానికి ఉపగ్రహం ద్వారా ప్రయోగాలు చేస్తున్నారు.

వృధాగా పడివున్న పొలాలు, ఇసుక తిన్నెలు, నదులు, కాలువలు, భూములలో దాగిఉన్న ఖనిజాలు, ఉప్పుతేలిన కయ్యలువంటి వన్నీ ఉపగ్రహం ద్వారా తెలుసుకో వచ్చు. గనులకుసంబంధించిన సమాచారం కూడా ఖచ్చితంగా అందిస్తున్నది. ఉపాధ్యాయ పాఠ్యాంశాలు, టివి, రేడియో, టెలిఫోన్ సౌకర్యాలకు మానవాళికి ఉపగ్రహాలు చేస్తున్న సేవలు అమోఘంగా పెరిగి పోతున్నాయి. అమెరికా పంపిన కొన్ని గూఢాచారి ఉపగ్రహాలైతే - ప్రపంచం లోని ఏనగరంలోనైనాసరే రోడ్లపై వాహనాలలో ఇద్దరు మాట్లాడుకొనే మాటలను పొల్లుపోకుండా విని, రేరవేస్తున్నాయట. ఎక్కడో హిమాలయాలలో పర్వతారోహకులు మంచులో కూరుకుపోయి, దావులేకలు పెడితే-అమెరికా, రష్యా ఉపగ్రహాలు వాటినివిని, రక్షణం నేలపైకి సమాచారం అందించి, వారిని రక్షించడానికి చర్యలు తీసుకోమని పురమాయించాయంటే, ఉప గ్రహాలు మానవజాతికి ఎంతటి అపురూప మైన సేవచేస్తున్నాయో అర్థం చేసుకో వచ్చు.

ఉపగ్రహం పరిశోధన, నిర్మాణ రంగంలో భారతదేశం ఇప్పుడిప్పుడే అభి వృద్ధిని సాధిస్తున్నది మరి పది పదిహేనే ళ్ళకు మన శాస్త్రవేత్తలు అమెరికా, రష్యా లతో సరిసమానమైన శాస్త్ర ప్రగతిని సాధించడం తథ్యం.

('ఫ్రంట్‌లైన్' ఆధారంగా) ★

నిద్రకు మాత్రలు

(4వ పేజీ తరువాత)

మాత్రలు వాడినట్లయితే వాటికి బానిసకావ డానికి అవకాశం ఎక్కువగా వుంటుంది.

దీర్ఘకాలిక టెన్షన్ (Chronic Anxiety) వల్ల నిద్రరాకుంటే Relaxation Training(Behavior Therapy) ద్వారా నివారించుకో వచ్చు.

సైకోసిస్ లేక డిప్రెషన్‌వల్ల నిద్ర రాకుంటే, దానికి తగిన మందులు వాడి నయం చేసుకోవచ్చు.

కొన్ని మందులు కొంతకాలం వాడిన తరువాత ఒక్కసారి నిలిపివేసినందువల్ల నిద్ర రాకపోవచ్చు. అటువంటివాటిని క్రమపద్ధతిలో తగ్గించి నిలిపివేయడం మంచిది.

కొన్నిమందులు (C N S Stimulants) Amphetamine, Caffeine నిద్రను రాకుండా చేస్తాయి. ఇటువంటిమందులు వాడవలసివచ్చినప్పుడు పగటిపూట మాత్రమే వాడడంవల్ల నిద్ర రాకపోవడం నివారించుకోవచ్చు.

ఈ క్రింది నియమాలు పాటించుట ద్వారానిద్రనుక్రమబద్ధంచేసుకొనేవీలుంది

1 డాక్టర్ సలహాలేనిదే నిద్రమాత్రలు వాడకూడదు. తప్పనిసరి పరిస్థితులలో నిద్రమాత్రలు వాడవలసి వచ్చినట్లయితే వాటిని 3 నెలలకంటే ఎక్కువకాలం వాడ రాదు.

2. కాఫీ, టీ, సిగరెట్ వంటి బ్రెయిన్ స్టిమ్యులెంట్స్‌ను రాత్రిపూట తీసుకొన కూడదు.

3. నిద్రపోవుటకు ఉపయోగించేబెడ్‌ను వీలైతే రూమ్‌ను నిద్రపోవటకుమాత్రమే ఉపయోగించాలి. అంటే ఆ బెడ్ పైన కూర్చొని టివి చూడడం, గేమ్స్ ఆడడం వంటివి చేయకూడదు.

4 నిద్రపోయేముందు మానసిక బాధను కలిగించే విషయాలను ఆలోచించకూడదు నిద్రరాకుంటే ఎందుకు రాలేదు అని పదే పదే ఆలోచించకూడదు.

5 నిద్రవస్తుంది అని అనిపించినప్పుడే బెడ్‌పైన పడుకోవాలి బెడ్‌పైన పడుకున్న 15 నిమిషాలలో నిద్రరాకుంటే బెడ్‌పైనుంచి పైకి లేవడం మంచిది.

6 ప్రతిరోజు నిద్రలేవడం ఒక నిర్ణీత సమయంలో ఉండేటట్లు అలవాటు చేసు కోవాలి.

7 పగటిపూట నిద్రపోవడం మానాలి.

8 కాఫీరక్తసునలేనివారు సాయంత్రపు సమయంలో 2 లేక 3 కి. మీ. నడవడం కాని లేక వ్యాయామం చేయడంకాని మంచిది. పైన చెప్పిన పద్ధతులనుపాటిస్తే నిద్రమాత్రలు అవసరం లేకుండా నిద్రరాలేదన్న సమస్యను పరిష్కరించుకో వచ్చును. అన్నిటికంటే ముఖ్యం నిద్ర ఎందుకు రావడంలేదో, తన మనోవ్యధ యేమిటో డాక్టరుకువివరంగాచెప్పి మందులు వాడితే ఖచ్చితంగా మానసిక వ్యాధి నివారణ అవుతుంది ★

చిత్ర సమీక్ష

(7వ పేజీ తరువాత)

ఈనాటి రాజకీయవ్యవస్థకు అద్దంపట్టాయి ఈ రాజకీయ చిత్రణలో మంచి వ్యంగ్యం ధ్వనిస్తుంది అన్నివిధాలా దెబ్బతిని పోయిన రాజకీయవ్యవస్థతోపాటు, పోలీసు శాఖ పరిస్థితి, ఇతర పరిపాలనా యంత్రాంగం దీనావస్థ నిర్భయంగా చూపాడు ఐ ఎ ఎస్, ఐ పి ఎస్. అధికారులు "అ, ఆ" లు రాని మంత్రుల చేతుల్లో వ్యక్తిత్వాన్ని చంపుకొని కుక్కిన పేనులా పడివుండటం చక్కగా చూపాడు.

ఈనాటి రాజకీయ వాతావరణంచూస్తూ వుంటే పురాణయుగంలోని కలిపురుషుడు జ్ఞప్తికొస్తాడు. శ్రీకృష్ణుడు తన అవతారం చాలించటంతో అమంగళకరమైన కలి యుగం ఆరంభమౌతుంది కలిప్రవేశంతో క్రౌర్యం హింస అసత్యం, అన్యాయం మొదలైనవాటితో కూడిన అధర్మచక్రం అన్ని ప్రదేశాల్లో విస్తరించుకుంది. అదే విధంగా మనదేశానికి స్వతంత్రం వచ్చిన తర్వాత కలిపురుషుడిలాగా మన రాజకీయ నాయకులు, పదవుల్లోవున్న ప్రబుద్ధులు అన్ని దుష్టచక్రంలోకి చొచ్చుకపోయారు. తమ స్వార్థానికి ప్రజాస్వామ్యాన్ని అండగా వుంచుకొన్నారు. ఆ కారణంగా మనిషి మనిషిగా మిగలలేకపోతున్నారు. 20వ శతాబ్దంలో మానవత్వం తిరగవేస్తే దాన వరుగా కనిపిస్తున్నారు. అందుకే దేవత లైనా 20 వ శతాబ్దంలో సిద్ధహస్తులుగా వుండకూడదు. వివిధ వ్యక్తిత్వం కలవా రుగా వుండాలి ఈ ప్రయోజనంతో ప్రేక్షకులను ఆలోచింపచేసుంది ఈచిత్రం. హాస్యంతో తీపి ముందుకు నడిపిస్తుంది ఈ చిత్రం.

గణేష్ పాత్రో మాటలు మెరుగ్గా వున్నాయి సి. నా. రె, జొన్నవిత్తుల పాటల్లో "అమ్మనుమించినదైవమున్నదా". "నాపేరునవపారిజాతం" అటు సాహిత్యం లోను, ఇటు రాఘవులు కూర్చిన బాణీ ల్లోనూ వినదగినవిగా వున్నాయి.

దంద్రం పాత్రతో నటించే అవకాశం దర్శకుడు సుమనుకు బాగా కలిగించాడు. సుమన్ దీన్ని సద్వినియోగం చేసు కున్నాడు. మిగతాపాత్రలన్నీ మామూ లుగా వున్నాయి. వాటిల్లో సూర్యంగా దేవదాస్ మామూలు బజారురౌడిలా నటిం చాడు. అశోక్ కుమార్ ప్రతిపక్ష రాజ కీయ నాయకుడుగా కొంతవరకు హాస్యా నికి వుపయోగపడ్డాడు నూతన నటి సుమా రంగనాథ్. టిటీ ఇద్దరు హీరో యిన్లుగా నామమాత్రంగా కనిపించారు. కోడి లక్ష్మణరావు ఫోటోగ్రఫీలో ప్రత్యే కత కనుపడరాదు. ★

సినిమా

(7వ పేజీ తరువాత)

కొత్త సెన్సార్ బోర్డు అధికారి

కేంద్ర మంత్రి పర్వతనేని ఉపేంద్ర వద్ద అంతరంగిక కార్యదర్శిగా పనిచేస్తున్న కె రత్నకిశోర్‌ను హైదరాబాద్ సెన్సార్ కార్యాలయానికి కొత్త సెన్సార్ అఫీసర్‌గా కేంద్ర సమాచార మంత్రిత్వశాఖ నియమిం చింది.

"ఏప్రెల్ 1 విడుదల"

మురళీ గోపాలకృష్ణ ప్రమోటర్‌గా పూర్ణతేజా క్రియేషన్స్ నిర్మించేచిత్రంపేరు "ఏప్రెల్ 1 విడుదల". దీనికి మాతృక "హరిశ్చంద్రుడు అబద్ధమాడితే" అనే నవల. రాజేంద్రప్రసాద్ సరసన శోభన నాయిక సంగీతః ఇళయరాజా.

బిజీ అవుతున్న శోభనాబాబు

కొంతకాలం విశ్రాంతి అనంతరం ఇప్పుడు శోభనాబాబు క్రమక్రమంగా బిజీ అవుతున్నారు. సత్యారెడ్డి దర్శకత్వంలో గౌతమి చిత్ర నిర్మించే చిత్రంలో, డి. వి. ఎస్. రాజు చిత్రంలో, మరో రెండు చిత్రా లకు ప్రస్తుతం తన అంగీకారం తెలిపారు

Edited, Printed & Published by N. Doleendra Prasad at the Zamin Ryot Press, - Nellore